మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్







RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 290 విశాఖపట్నం, 10 సెప్టెంబరు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur


## కరువు ప్రాంతాల్లో చెరువులపైనే ప్రత్యేక దృష్టి పెట్టండి : సీఎం

**తాడేపల్లి:** ఏపీలో ఈఏపీ (ఎక్స్‌టర్నెల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్)పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మొత్తం 10 ప్రాజెక్టుల కోసం రూ. 25,497.28 కోట్లు ఖర్చుచేస్తోంది ప్రభుత్వం. ఈ సందర్భంగా.. న్యూడెవలప్‌మెంట్ (ఎన్డీబీ)బ్యాంకు, ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ), జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ (జైకా), ప్రపంచ బ్యాంకు, కేఎఫ్‌బీ బ్యాంకుల రుణసహాయంతో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులనూ సమీక్షించారు సీఎం జగన్.

ఈ సమీక్ష సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా చూసుకోవాలని, నిర్దేశిత సమయంలోగా ప్రాజెక్టులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.



కరువు ప్రాంతాల్లో కాల్వల ద్వారా చెరువుల అనుసంధానం: రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర తదితర కరవు ప్రాంతాల్లో చెరువులను కాల్వల ద్వారా అనుసంధానం చేయాలని సీఎం జగన్.. అధికారులకు సూచించారు. నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని.. ఉండాల్సిన చోట చెరువులు ఉన్నాయా? లేవా? ఉన్న చెరువుల పరిస్థితి ఏంటి? తదితర అంశాలపై పూర్తిగా అధ్యయనం చేయాలని ఆదేశించారు.

ఒకవేళ అవసరమైన చోట చెరువులు లేకపోతే.. అక్కడ కొత్తగా చెరువులు నిర్మించాలన్న ఆయన.. ఈ చెరువులన్నింటినీకూడా గ్రావిటీ ద్వారా నీరు ప్రవహించేలా కాల్వలతో అనుసంధానం చేయాలని అధికారులకు చెప్పారు. దీనివల్ల భూగర్భజలాలు గణనీయంగా పెరుగుతాయని, పర్యావరణ సమతుల్యత కూడా ఉంటుందని సీఎం జగన్ పేర్కొన్నారు. చెరువు కింద చక్కగా భూములు సాగు జరుగుతుందని, వ్యవసాయం బాగుండడంతో ఉపాధి, ఆదాయాలు కూడా స్థిరంగా ఉంటాయని, ఒక సమగ్రమైన అధ్యయనం చేసి ఈప్రాజెక్టును చేపట్టాలని, ప్రపంచబ్యాంకు లాంటి ఆర్థిక సంస్థల సహాయంతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు సీఎం జగన్.

**పోర్టులతో పెద్దఎత్తున అభివృద్ధి**

పనులు పూర్తిచేయకుండా వదిలేసిన బ్రిడ్జిలు, ఆర్వోబీలు, ఫ్లైఓవర్లు.. వీటిని పూర్తిచేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. ''రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడుల్లో మూడు పోర్టులు కడుతున్నాం. వీటిచుట్టుపక్కల అభివృద్ధి జరిగే అవకాశాలు బాగా ఉంటాయి కాబట్టి, వాటి పరిధిలో ల్యాండ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయడం అన్నది చాలా అవసరం. దీనివల్ల పోర్టు ఆధారితంగా పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అధికారులతో సీఎం జగన్ పేర్కొన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ సమీర్ శర్మ, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, రహదారులు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పరిశ్రమలశాఖ డైరెక్టర్ జి సృజన, ఏపీయూఎఫ్ఐడీసీ ఎండీ పి రాజాబాబు.. ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నాం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మూడు రాజధానులు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పునరుద్ఘాటించారు. దీనికి సంబంధించిన స్పష్టమైన బిల్లును అసెంబ్లీలో మళ్లీ ప్రవేశపెడతామని ఆయన తెలియజేశారు. గతంలో రాజధానిపై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును సవరించి కొత్త బిల్లు పెట్టాలనే ఆలోచన చేశామని, అయితే కోవిడ్ కారణంగా ఇది కొంత ఆలస్యం అయిందని ఆయన తెలియజేశారు. అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ క్షణంనుంచైనా విశాఖ నుంచి పాలన ఆరంభించవచ్చు అని ఆయన తెలియజేశారు. శుక్రవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖను పరిపాలనా రాజధానిగా చేసి ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేస్తుంటే, దానిని అడ్డుకునేందుకు చంద్రబాబునాయుడు అమరావతి ప్రాంత ప్రజలను రెచ్చగొట్టి అమరావతి నుంచి అరసవెల్లి యాత్రకు ఉసిగొల్పారని, ఈ యాత్రను ఉత్తరాంధ్ర ప్రజలపై చేస్తున్న దండయాత్రగా భావిస్తున్నామని అమర్నాథ్ అన్నారు. అమరావతిలో జరిగిన పుస్తకావిష్కరణ సభలో ప్రతిపక్ష



నేత చంద్రబాబు సహా ఇతర పార్టీ నేతలు ముఖ్యమంత్రి గురించి చులకనగా,అవహేళనగా మాట్లాడడం సరికాదని అన్నారు. ఈ సభలో చంద్రబాబుతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులు చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే వారు కూడా విశాఖ ప్రాంత వ్యతిరేకులుగా భావించవలసి వస్తోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలను సమానంగా చూడాలని, అభివృద్ధి అనేది అంతటా జరగాలని ఆలోచించి మూడు రాజధానుల ప్రకటన చేస్తే, దానికి ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన వైసీపీ మినహా ఇతర రాజకీయ పార్టీల నేతలు వ్యతిరేకించడం అన్యాయమన్నారు. అమరావతిలోని 29 గ్రామాలు మాత్రమే అభివృద్ధి చెందాలని, రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి చెందకూడదన్న భావనతోనే ఈ సభను ఏర్పాటు చేసినట్లు అర్థం అవుతోందని అన్నారు. అమరావతి వద్దు అని చెప్పలేదు., అమరావతిని కూడా కలుపుకొని మూడురాజధానులు చేసి చూపిస్తామని, అందులో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అమర్నాథ్ స్పష్టం చేశారు. శ్రీకృష్ణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా మూడు రాజధానుల ఏర్పాటు కోసం అడుగుముందుకు వేస్తుంటే దాన్ని వెనక్కి లాగే ప్రయత్నం చేస్తున్నారని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి ఒకటే రాజధానిగా చేస్తే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందక పోవడమే కాకుండా, అక్కడ రాజధాని నిర్మాణానికి లక్షా 10 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఆయన అన్నారు. ఇంత మొత్తం రాజధానికి ఖర్చు పెట్టే కన్నా ఆ మొత్తంతో అనేక పథకాలను ప్రవేశపెట్టడానికి అవకాశం కలిగిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 15వేల కోట్లతో నాడు నేడు వంటి బృహత్తర కార్యక్రమం, ఆసుపత్రుల అభివృద్ధి, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను చేపట్టామని ఆయన చెప్పారు. విశాఖకు రాజధాని వద్దని చెప్పి, మొదటి సారి విశాఖ వచ్చిన చంద్రబాబును ఇక్కడి ప్రజలు ఎలా వెనక్కి పంపించారో అందరికీ తెలుసనీ అమర్నాథ్ అన్నారు. అయినా చంద్ర బాబు నాయుడు ఉత్తరాంధ్రపై దండయాత్ర చేయడానికి వివిధ పార్టీల నాయకులను రెచ్చగొట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర ప్రజలు

(మిగతా 2లో)

## అసోం సీఎం హిమంత బిశ్వ శర్మకు చేదు అనుభవం



అసోం సీఎం హిమంత బిశ్వ శర్మకు హైదరాబాద్‌లో చేదు అనుభవం ఎదురైంది. ఎంజే మార్కెట్ వద్ద ఓ టీఆర్ఎస్ కార్యకర్త హల్ చల్ చేశాడు. భాగ్యనగరి గణేశ్ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ వచ్చాడు. వేదికపై ప్రసంగిస్తుండగా టీఆర్ఎస్ కార్యకర్త నందు బిలాల్ అడ్డుకునేందుకు యత్నించాడు. వెంటనే అతడిని గణేశ్ ఉత్సవ కమిటీ, హైదరాబాద్ పోలీసులు అక్కడి నుంచి తరలించారు.

పర్యటనలో భాగంగా ఉదయం చార్మినార్ ప్రాంతంలో గల భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని హిమంత బిశ్వ శర్మ దర్శించుకున్నారు. ఆ తర్వాత మొజాం జాహీ మార్కెట్ వద్దకు వచ్చారు. మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన వేదికపైకి ఎక్కారు. ప్రసంగిస్తూ.. సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేశారు. వేంటనే శర్మ వెనుక నుంచి నందు బిలాల్ చొచ్చుకొని వచ్చాడు. శర్మ ముందున్న మైక్‌ను తన చేతిలోకి తీసుకున్నాడు. శర్మతో వాగ్వాదానికి దిగాడు.


అలర్ట్.. దీంతో ఒక్కసారిగా అప్రమత్తమైన గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు పోలీసులు నందుబిలాల్‌ను అక్కడి నుంచి కిందకు దించి తరలించారు. ఆ తర్వాత శర్మ తన ప్రసంగాన్ని కొనసాగించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.అయితే అంతకుముందు.. బీజేపీ- టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. దీంతో పోలీసులు ఇరువురిని అక్కడినుంచి తరలించారు.

ప్రశాంతంగా ఉండనీయరా..? మరోవైపు ఘటనపై హోం మంత్రి మహమూద్ అలీ స్పందించారు. శర్మ వైఖరిని తప్పుపట్టారు. ప్రశాంతంగా శోభాయాత్ర జరుగుతుండగా. సీఎం కేసీఆర్‌పై అనుచితంగా మాట్లాడటం సరికాదని కామెంట్ చేశారు. ఇదీ సరికాదని.. తీరు మార్చుకోవాలని

(మిగతా 2లో)

## కొప్పరపు కవులు కి ఘన నివాళులు

వారి సేవలు అజరామరం



**బీచ్ రోడ్, (విశాఖ సమాచారమ్):** ఆశుకవి పద్య పితామహులు, కొప్పరపు కవుల కళాపీఠం 20వ వార్షికోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బీచ్ రోడ్ లో ఉన్న కొప్పరపు కవుల విగ్రహాలకు అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, జస్టిస్ కేజీ శంకర్, కొప్పరపు కవుల కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు మాశర్మ,అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులంతా పూలమాలలు వేసి ఘనము గా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వీరంతా మాట్లాడుతూ కొప్పరపు కవుల గొప్పతనాన్ని తెలియజేశారు. గంటకు 500కు పైగా పద్యాలను ఆలపించిన గొప్ప మహోన్నతులని అటువంటి వ్యక్తుల పేరిట క్రమం తప్పకుండా అన్ని వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

## నీట్-2022లో ఆదిత్య ప్రభంజనం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జాతీయ స్థాయిలో నిర్వహించేనీట్-2022 పరీక్షా ఫలితాల్లో ఆదిత్య విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు. ఆదిత్య విద్యార్థిని ఎన్.వి.ఎస్.వైష్ణవి జాతీయ స్థాయిలో 15వ ర్యాంక్, రాష్ట్ర స్థాయి ప్రథమ రాంక్ సాధించి ఆదిత్య ప్రతిభను మరోసారి చాటారు. ఈమె 720 మార్కులకు గాను 706మార్కులు సాధించారు. అలాగే జి.సూర్య సాయి తేజ జాతీయ స్థాయిలో 32వ ర్యాంక్, జి.తేజ 377,వి.మణికంఠ స్వామి 571,పి.హరీష్ 815,బి.రిషి కుమార్ రెడ్డి 1277, పి.అభిషేక్ 1296,వి.జాన్సన్ నిస్సి1351, జి.చైతన్య 1746, ఎన్.రవికిరణ్ 1750, బి.దినేష్ కార్తీక్1926, పి.ప్రణవి 2002,ప్రఖ్యాత్ పాండే2357 ,2622, 2868, 2900, 3521, 4361, 5356, 5694 ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా శ్రీ నగర్ ఆదిత్య అకాడమీలో జరిగిన విలేకరుల సమావేశంలో అకాడమీ కార్యదర్శి యన్ కే దీపక్ రెడ్డి మాట్లాడుతూ, తమ విద్య సంస్థలపై నమ్మకం ఉంచి, చదివిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కరోనా కారణంగా గత రెండు సంవత్సరాల కాలంలో నేరుగా అధ్యాపకుల నుండి విద్య పొందక పోయిన సరే , ఆన్లైన్ తరగతుల ద్వారా చదివి, ఇటువంటి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను, వారికి అన్ని వేళలా అండగా ఉన్న అధ్యాపకులను అభినందించారు. నీట్ 2022 ఆల్ ఇండియా కేటగిరీలో 1000 లోపు 5గురు, 5000లోపు 27మంది, 10000 లోపు 44మంది ఫలితాలు సాధించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థలు చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ లక్ష్మీ రాజ్యం, ప్రిన్సిపాల్ జె. మొయినా, పి.సత్యనారాయణ రెడ్డి, కో ఆర్డినేటర్ కె.లక్ష్మీ కుమార్, అకడమిక్ డైరక్టర్స్ రాఘవరెడ్డి, గంగి రెడ్డి, ఫణీంద్ర తదితరులు అభినందించారు.

## నేటితో ముగియనున్న చాతుర్మాస్య దీక్ష





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రిషికేష్ వేదికగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు చేపట్టిన చాతుర్మాస్య దీక్ష శనివారం (10వ తేదీ)తో ముగుస్తుంది. పీఠాధిపతులు ఆదివారం (11వ తేదీ) ఉదయం డెహ్రాడూన్ విమానాశ్రయం నుండి బయలుదేరి ఉదయం 9.30 గంటలకు విశాఖ చేరుకుంటారు. 10 గంటలకు చినముషిడివాడ పీఠం ప్రాంగణానికి వెళతారు. విశాఖ నగరానికి వస్తున్న స్వరూపానందేంద్ర స్వామికి అఖండ స్వాగతం పలికేందుకు పీఠం భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. రిషికేష్ వద్ద గంగాతీరంలోని విశాఖ శ్రీ శారదాపీఠం ఆశ్రమంలో జూలై 13వ తేదీన చాతుర్మాస్య దీక్షను ప్రారంభించారు. ఆధ్యాత్మిక ప్రవాహాన్ని తలపించేలా 60 రోజుల పాటు దీక్ష నిర్వహించారు. దీక్షా కాలంలో ఆదిశంకరాచార్యుల వారి ప్రస్థాన త్రయ భాష్య పాఠాలను వేద విద్యార్థులకు బోధించారు. ఉపనిషత్తులతో ఒకటైన తైత్తిరీయోపనిషత్తు, శంకరాచార్యులు రచించిన అద్వైత పంచ రత్నాలు, ఉపదేశ సహస్రి ప్రకరణ గ్రంధాన్ని సాధువులు, స్వాములకు ఉపదేశించారు. దేవభూమిగా పేరున్న రిషికేష్ ప్రాంతంలో నెలకొన్న పురాతన ఆశ్రమాలను సందర్శించారు. పీఠం రిషికేష్ ఆశ్రమంలో పలువురు మహా మండలేశ్వర్లుతో సమావేశమై వేదాంత చర్చలు నిర్వహించారు. బ్రహ్మచార విద్యార్థులు, సాధు సంతులకు అన్నదానం చేశారు. రాజశ్యామల అమ్మవారిని ఉపాసిస్తూ నిత్యం పుణ్యస్నానమాచరించి గంగమ్మ తల్లికి

(మిగతా 2లో)

## లోన్ యాప్ లను వినియోగించి ఋణాలు తీసుకోవద్దు, వేధింపులకు గురి కావద్దు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** యాప్ నిర్వహకులు సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకున్న యాప్ ద్వారా మీ వ్యక్తిగత సమాచారం, మీ ఫొటోస్, వీడియోస్ ను హ్యాక్ చేసి మిమల్ని బ్లాక్ మెయిల్ చేస్తారని అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి తెలిపారు. లోన్ యాప్లను వినియోగించి రుణాలు తీసుకొని వేధింపులకు గురికా వద్దని ఆమె హితవుపిలికారు. తక్కువ మొత్తం అప్పుగా ఇచ్చి అధిక వడ్డీతో ఎక్కువ మొత్తం తిరిగి చెల్లించమని లోన్ తీసుకున్న వారిపై పై ఒత్తిడి తెచ్చి మానసికంగా హింసిస్తారు.మీ యొక్క ఫొటోలను అశ్లీలంగా మార్చి సోషల్ మీడియాలో పెట్టి మిమ్మల్ని మానసికంగా ఆందోళనకు గురిచేసి మీ ప్రతిష్టకు భంగం కలిగిస్తారు.లోన్ యాప్స్ అన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థల క్రిందకు వస్తాయి. వీటికి ఆర్బిఐ ఎటువంటి బాధ్యత వహించదు.లోన్ యాప్, సైబర్



మోసాలపై పోలీసు అధికారులకు మరియు సిబ్బంది అందరికి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం.ఇటివలి కాలంలో వినిపిస్తున్న ఆన్ లైన్ లోన్ యాప్ మోసాలపై జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఐపీఎస్ మాట్లాడుతూ మోసపూరిత ఋణ యాప్ ల పట్ల జాగ్రత్త వహించాలని, లోన్ యాప్స్ అనేక దారుణాలకు కూడా కారణం అవుతున్నాయని, లోన్ యాప్స్‌లో రుణాలు తీసుకొనేవారి స్మార్ట్‌ఫోన్లలోని కాంటాక్ట్స్, ఇతర వ్యక్తిగత సమాచారం యాప్ నిర్వహించేవారికి అనుసంధానించబడి రుణం తీసుకున్నవారు ఈఎంఐ చెల్లించడంలో విఫలం అయితే మానసికంగా వేధించడంతో పాటు, వారి కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్నవారికి చెబుతామని, పరువు తీస్తామని బెదిరించడం, రుణాలు ఇచ్చే యాప్‌ల ప్రతినిధులు అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు, డిఫాల్టర్ల చిత్రాలను 'రేపిస్ట్' లేదా 'భికారీ నంబర్ 1', దొంగ వంటి ట్యాగ్‌తో మార్ఫింగ్ చేయడం, మిమ్మల్ని చనిపోయినట్లు ప్రకటించడం, మీ యొక్క వ్యక్తిగత మరియు కుటుంబ సభ్యుల ఫొటోలను అశ్లీలంగా మార్చి మీ కుటుంబ సభ్యులకు లేదా మీ ఫోన్ కాంటాక్ట్ లిస్టులో ఉన్న నెంబర్ లకు లేదా ఇంటర్నెట్ లో పెట్టి మిమ్మల్ని మానసిక ఆందోళనకు గురిచేసి మీ ప్రతిష్టకు భంగం

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నాం

సౌమ్యులు. అలా అని పాదయాత్రల పేరుతో దండయాత్రలు చేస్తే చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ అభివృద్ధికి తానే శంకుస్థాపన చేశానని చెప్పుకుంటూ పిచ్చిపట్టినట్టు వ్యవహరిస్తున్న చంద్రబాబును వదిలేస్తే చార్మినార్ కూడా తానే కట్టేననేని చెబుతాడని అన్నారు. హైదరాబాద్ను అంతగా అభివృద్ధి చేసి ఉంటే, ఆ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎందుకు కనుమరుగు అయిందని అమర్నాథ్ ప్రశ్నించారు. హైటెక్ సిటీకి అప్పటి ముఖ్యమంత్రి జనార్ధన్ రెడ్డి శంకుస్థాపన చేస్తే చంద్రబాబునాయుడు ప్రారంభోత్సవం మాత్రమే చేశారని ఆయన చెప్పారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే లక్షలాది మందికి ఉద్యోగాలు లభించాయని ఆయన తెలియజేశారు. చంద్రబాబు నాయుడు హయాంలో విజయవంతంగా పూర్తి చేసిన ఏకైక ప్రాజెక్ట్ హెరిటేజ్ ఒక్కటేనని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. పేదవాడికి సైతం ఉన్నత విద్య, వైద్యం అందించాలన్న మంచి ఆలోచన చంద్రబాబుకి ఎప్పుడైనా వచ్చిందా? అని ప్రశ్నించారు. అమరావతిలో పేదవారిని చంపి, ధనవంతులని బతికించాలన్న దురాలోచన కలిగిన చంద్రబాబు స్వలాభాలను ప్రజలు గమనిస్తున్నారని, అతనికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.సిపిఐ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ తులసి రెడ్డి వంటి డస్ట్ బిన్ నేతలను పక్కన పెట్టుకుని ఇష్టారాజ్యంగా ప్రసంగాలు చేస్తే చూస్తూ ఊరుకోమని, యాత్రల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అమర్ నాథ్ హెచ్చరించారు. శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని, అందుకే పాదయాత్రకు అనుమతులు నిరాకరించామని ఆయన తెలియజేశారు. ఒకప్పుడు అమరావతి దేవతల రాజధాని, చంద్రబాబు నిర్మించాలనుకున్నది దెయ్యాల, రాక్షసుల రాజధాని అని అమర్ నాథ్ అన్నారు. బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు మూడు రాజధానులు గురించి చేసిన వ్యాఖ్యలపై అమర్ నాథ్ స్పందిస్తూ, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఆయన స్పష్టమైన వివరణ ఇచ్చిన తర్వాతే ఈ విషయం గురించి మాట్లాడాలని ఆయన అన్నారు. ఇలా ఉండగా అసెంబ్లీ సమావేశాల అనంతరం భోగాపురం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నామని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## అసోం సీఎం హిమంత బిశ్వ శర్మకు చేదు అనుభవం

సూచించారు. మరో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా రియాక్ట్ అయ్యారు. హైదరాబాద్ను ప్రశాంతంగా ఉండనీయరా అని బీజేపీ నేతలను అడిగారు. హిమంత శర్మ ఇక్కడికి రెచ్చగొట్టేందుకు వచ్చారా అని అడిగారు. ప్రజలను రెచ్చగొట్టేందుకే తీసుకొచ్చారా అని మండిపడ్డారు. మేం అసోం వెళ్లి మాట్లాడగలం అని తెలిపారు.

## నేటితో ముగియనున్న చాతుర్మాస్య దీక్ష

హారతులిచ్చారు. శ్రీ శారదా స్వరూప రాజశ్యామల చంద్రమౌళీశ్వరులను ఆరాధిస్తూ వేదాంత చింతన మధ్య పవిత్రమైన చాతుర్మాస్య కాలాన్ని గడిపారు. దీక్ష ముగింపు సందర్భంగా స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర శనివారం గంగా నదికి పూజలు ఏసి, వపన సంస్కారం నిర్వహిస్తారు. భగవద్గీత పారాయణ చేసిన అనంతరం సీమోల్లంఘున ప్రిక్రియలో భాగంగా హరిద్వార్ వెళ్తారు.

## లోన్ యాప్ లను వినియోగించి ఋణాలు తీసుకోవద్దు, వేధింపులకు గురి కావద్దు

కలిగించడం వంటివి చేస్తున్నారు.

రుణాలు ఇచ్చే యాప్‌ల ప్రతినిధులు ఎవరైనా అనభ్యకరంగా మాట్లాడి, వేధింపులు, బెదిరింపులకు పాల్పడితే, ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా ధైర్యంగా వ్యవహరించి తక్షణమే జిల్లా పోలీసు డయల్ 100/ వాట్సాప్ నెంబర్ 9505200100 కి సమాచారం అందజేయాలని సూచించారు.ప్రజలు ముఖ్యంగా చదువుకుంటున్న యువత, మహిళలు ఈ ఆన్ లైన్ ఇన్ స్టెంట్ లోన్ యాప్ ల పట్ల ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని, అనధికార లోన్ యాప్ లను ఇన్స్టాల్ చేసేటప్పుడు మీ యొక్క కాంటాక్ట్స్, మీడియా, గ్యాలరీ, కెమెరా లకు సంబంధించి ఎటువంటి పర్మిషన్స్ ఇవ్వొద్దని, రుణాలు తీసుకునే విషయంలో బ్యాంకుల్ని, ప్రముఖ ఫైనాన్సింగ్ సంస్థల్ని ఆశ్రయించడమే శ్రేయస్కరమని జిల్లా ఎస్పీ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## అన్నదాన ప్రసాదాన్ని వడ్డిస్తున్న బుడుమూరి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9 వ వార్డు, విశాలాక్షి నగర్ పరిధి సంజీవ్ నగర్ లో వినాయకచవితి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం వినాయకుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నల్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు . కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు , 9 వ వార్డు ఇంచార్జ్ బుడు మూరి గోవింద్ విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు . సుమారు 1000 మందిపైగా స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వకరించారు. స్థానిక నాయకులు నల్ల అప్పారావు, నల్ల శ్రీమన్నారాయణ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలైన నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల నిర్మాణాలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణ పనులు వారం వారం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శు క్లా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో కలెక్టరు డా. కృతికా శుక్లా.. హౌసింగ్, ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణ పనుల పురోగతిపై కాకినాడ, పెద్దాపురం డివిజన్ పరిధిలోని మండలాల వారీగా హౌసింగ్, పీఆర్ బిల్డింగ్ పనుల పురోగతిపై కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు గ్రామ/వార్డు సచివాలయాలుబీ రైతు భరోసా కేంద్రాలు వైఎస్సార్ విలేజ్ క్లినిక్ సెంటర్లు నిర్మాణ పనులు ముమ్మరం చేయాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి అధికారులు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులను వారికి కేటాయించిన ప్లాట్లతో మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.

సొంత స్థలాలు కలిగి గృహ నిర్మాణ సంస్థ ద్వారా లోను మంజూరైన లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణ పనులు ప్రారంభించడంతో పాటు స్టేజ్ కన్వర్షన్ అయ్యేవిధంగా చూడాలని, వైఎస్సార్ గ్రామీణ్ పథకం కింద మంజూరు అయిన గృహాలకు గ్రౌడింగ్ పనులు ప్రారంభించాలని కలెక్టరు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యకలాపాలను ప్రజలకు చేరువ చేయటంలో కీలక పాత్ర పోషించనున్న ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 340 పీ.ఆర్ బిల్డింగ్స్ పూర్తి అయ్యాయని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టరు తెలిపారు. అదేవిధంగా చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్మాణం, మరమ్మత్తులు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డీపివో ఎస్వీ.నాగేశ్వరనాయక్, డ్వామా పీడీ ఎ.వెంకట లక్ష్మి, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, హౌసింగ్, పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

# కొండచరియలు జారిపడి మట్టిలో మునిగిన నివాసాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** వర్షాలకు కొండమీద ఉన్న మట్టిపెల్లలు జారి పడడంతో కృష్ణా కోలనీ యోగా కేంద్రం వెనుక ఉన్న గ్రామాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు కోరారు.

భీమిలి జోన్ 3వ వార్డు కృష్ణా కోలనీ బొడ్డోడు గెడ్డను శుక్రవారం గంటా నూకరాజు స్థానికులతో కలసి సందర్శించారు. రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొండవాలు కిందని ఉన్న గ్రామాలను సందర్శించి అక్కడ ఉన్న వారితో మాట్లాడారు. కొండమీద ఉన్న మట్టి వర్షాలకు పూర్తిగా జారి కాలువలలోకి చేరడంతో వర్షం నీరు రోడ్డుమీదుగా గ్రామాల్లోకి చేరడం, ప్రజలు నివాసం ఉంటున్న ఇండ్లలోకి వెళ్లడం స్థానికులను కలవర పరిచిందని గంటా నూకరాజు అన్నారు. ఇంకా ముందు ముందు భారీ వర్షాలు పడి ఇంకా ఎక్కువ మట్టిపెళ్లలు జారిపడితే స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. కొండనుండి వచ్చే మట్టికి అడ్డుకట్ట వేయడం, ఎంత వర్షం పడినా కాలువలు ద్వారా సురక్షితంగా నీరు పోయే విధంగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ముందుగా స్థానిక జోనల్ అధికారులు సందర్శించి శాశ్వతంగా ఉండే విధంగా సమస్యను పరిష్కరించాలని గంటా నూకరాజు కోరారు.

ఈ ప్రాంతాన్ని గంటా నూకరాజుతో సందర్శించిన వారిలో పాడుగు రామారావు, పాడుగు పోతురాజు, దానాల శ్రీను, జలగడుగుల మురళి, వాసుపల్లి వంశీ ఉన్నారు.

# 50లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 74 వ వార్డు పరిధి సిద్దేశ్వరం నుండి వై ఎస్ ఆర్ నగర్ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్డు స్థానంలో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో నూతన రోడ్డు నిర్మాణ పనులను ఆ వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు తిప్పల వంశీరెడ్డి శుక్రవారం ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రోడ్డు గతుకులతో పడవడంతో ఇటుగా వెళ్లే పాదాచారులు, వాహన చోదకులు చాలా అవస్థలు పడుతున్న సంగతి తన దృష్టికి రావడంతో సత్వరమే స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే 50 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. వార్డులో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించి అభివృద్ధి చేస్తానని చెప్పేరు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏ ఈ ఎస్ వెంకటరావు, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీహరి, గొందేశి సత్యారావు, గొందేశి సత్యనారాయణ, గోరుసు అప్పారావు, గోరుసు చినఅప్పారావు, పిట్ట రాము, గొందేశి అప్పారావు, గోరుసు గురునాధ రెడ్డి, వార్డు ముఖ్య నాయకులు, గుడికమిటి సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

శనివారం 10-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : శు. పూర్ణిమ మ. 03.32
నక్షత్రం : శతభిషం ఉ. 09.38
వర్జ్యం : మ. 03.37 ల 05.06 వ


సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607

## టిడిపి బూత్ ప్రెసిడెంట్లకు అవగాహన సదస్సు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు తోట గరువు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ , ఓటర్ల జాబితా సవరణ బూతు ప్రెసిడెంట్ లకు అవగాహనా సదస్సు నిర్వహించారు . వార్డు టిడిపి అధ్యక్షుడు గాడి సత్యం ఆధ్వర్యంలో బూతు కమిటీ లకు ఓటర్ లిస్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో వానపల్లి గణేష్ , బ్రహ్మం , నాగరాజు, తిమొతీ , సదా, కాయిత గోవింద్, డి. ఈశ్వరరావు. ఒమ్మి రాజు, మజ్జి శ్రీను జి. రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక విధానంలో కాలము గొప్ప శక్తి వంతమైనది: డాక్టర్ ఉమర్ ఆలీషా



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు అవతారి హుస్సేన్ షా 117 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నూతన ఆశ్రమ ప్రాంగణంలో సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీఠాధిపతి డా" ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ఆధ్యాత్మిక విధానంలో కాలము గొప్ప శక్తివంతమైనదని,కాల పరీక్షను తట్టుకున్న వారే భగవత్ కృప పొందగలరని,దేహమే దేవాలయం, జీవుడే ఈశ్వరుడని భక్తులకు " షా " తత్వాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, మీడియా కన్వీనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గనుల శాఖామంత్రుల జాతీయ సదస్సు



**విజయవాడ, (పీఐబీ):** కేంద్ర గనులు, బొగ్గు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి గనుల శాఖ మంత్రుల జాతీయ సదస్సుని శుక్రవారం హైదరాబాద్ హయత్ లో ప్రారంభించారు. ఈ సదస్సు హైదరాబాద్ లోని, గచ్చిబౌలి, హయత్ లో, 10 సెప్టెంబర్ 2022 వరకూ కొనసాగుతుంది. గనుల మంత్రుల జాతీయ సదస్సు ఖనిజ రంగాన్ని 'ఆత్మ నిర్భర్'గా మార్చడంతో పాటు భారతదేశంలో సుస్థిరమైన గనుల రంగ అభివృద్ధి ని ప్రోత్సహించే దిశలో మరో అడుగు.

ఈ కార్యక్రమానికి 11 రాష్ట్రాలకు చెందిన గనుల మంత్రులు, ప్రధాన కార్యదర్శులు/ప్రత్యేక కార్యదర్శులు (గనులు) మరియు 19 రాష్ట్రాలు మరియు ,1 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన డి జి ఎంలతో పాటు గనుల మంత్రిత్వ శాఖ, బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు ఉక్కు మంత్రిత్వ శాఖ అధికారులు,గనులు బొగ్గు మరియు ఉక్కు మంత్రిత్వ శాఖలోని 14 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుండి సి ఎం డీలు మరియు 10 నోటిఫైడ్ ప్రైవేట్ అన్వేషణ సంస్థల అధిపతులు కార్యక్రమానికి హాజరు అవ్వనున్నారు.

ఈ రంగంలో సులభతమైన వ్యాపారం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) ను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలను ప్రవేశపెట్టింది. ఖనిజ లోహాల బ్లాకుల అన్వేషణ వల్ల పెట్టుబడిదారులకు బ్లాక్‌ల వేలం సులభతరం చేయడం వల్ల ఈ రంగం లో పోటీతత్వాన్ని మరింత పెంచడం ద్వారా 7 సంవత్సరాలలో ఖనిజాల ఉత్పత్తి 200% పెరగటానికి అవకాశం కల్పించింది. మనం అమృత్ కాల్‌లోకి ప్రవేశిస్తున్న ఈ సందర్భంగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త విధాన సంస్కరణల వ్యూహాలను అభివృద్ధి చేయడం, సాధించాల్సిన వ్యూహాలపై చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం గనుల మంత్రుల జాతీయ సదస్సును నిర్వహించింది. 2047 నాటికి మైనింగ్ రంగానికి సంబంధించిన అమృత్ కాల్ లక్ష్యాలను సాధించాలని నిర్ణయించారు.

సదస్సు సందర్భంగా, గౌరవనీయ గనుల శాఖ మంత్రి 'ది మైనింగ్ ఎరీనా' అనే డిజిటల్ వేదికను ప్రారంభించారు. ఇది గనుల మంత్రిత్వ శాఖ యొక్క పథకాలను, కార్యక్రమాలను గురించి ప్రజలకు ప్రత్యక్ష అనుభవాన్ని మరియు సమాచారాన్ని అందించే ఒక ఇంటరాక్టివ్ వేదిక. ఇది గనుల రంగ అభివృద్ధి కోసం మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న పాత్ర బాధ్యతలు, విజయాలపై మరియు మంత్రిత్వ శాఖ యొక్క అనుబంధ కార్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల మరియు స్వయంప్రతిపత్త సంస్థల యొక్క సమగ్ర సమాచారాన్ని అందిస్తుంది.

గనుల రంగంలో ప్రయత్నాలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై చర్చలు జరిగాయి. నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్‌ని కేంద్ర ప్రభుత్వం 14 ఆగస్ట్, 2015న స్థాపించింది. 28 మార్చి, 2021 నాటి గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టానికి ఇటీవలి చేసిన సవరణల తర్వాత ఎన్ ఎం ఈ టీ ఇప్పుడు "లాభాపేక్ష లేని స్వయం ప్రతిపత్తి గల సంస్థ"గా ఉంది .ఎన్ ఎం ఈ టీ ఇప్పటివరకు ఆమోదించబడిన 238ప్రాజెక్టులలో 513.85 కోట్ల రూపాయల వ్యయంతో 132 ప్రాజెక్టులు ఇప్పటి వరకు పూర్తి చేయబడ్డాయి. గనుల మంత్రిత్వ శాఖ 10 ప్రైవేట్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజెన్సీలను నోటిఫై చేసింది. ఈ నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లొరేషన్ ఏజెన్సీలు నేషనల్ మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ ట్రస్ట్ నుండి నిధులు పొందేందుకు అర్హులు. ఎన్ పి ఈ ఏ ప్రతినిధి కూడా డెలిగెట్స్ తో సంభాషించారు.

ఖనిజ రంగంలో వేలం ప్రక్రియపై జరిగిన ప్రదర్శన, వేలం విధానం పారదర్శకతను ఎలా మెరుగుపరిచిందో మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని ఎలా పెంచిందో తెలియజేసింది. ఖనిజ ఉత్పత్తిని పెంచడం, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలను పెంచడం, ఉపాధి కల్పన, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం మొదలైన లక్ష్యంతో ఎం ఎం డి ఆర్ చట్టం 2016, 2020 మరియు 2021లో సవరించబడింది. 10 రాష్ట్రాల్లో ఇప్పటివరకు 206 మినరల్ బ్లాక్‌లు వేలం వేయబడ్డాయి. ఈ సవరణలతో సంవత్సరానికి వేలం వేయబడే బ్లాకుల సంఖ్య 3 రెట్లు పెరిగింది, దీని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలు కూడా గణనీయంగా పెరిగాయి, రాష్ట్ర ప్రభుత్వాల ప్రస్తుత వేలం పరిస్థితిని కూడా ఎజెండా లో చేర్చారు. కర్ణాటక, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి ఏడు రాష్ట్రాలు తమ రాష్ట్రాలలో ఖనిజ లభ్యత సంభావ్యత మరియు ఈ రంగంలో ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు

12 జూలై 2022న న్యూఢిల్లీలో జరిగిన 6వ జాతీయ గనులు మరియు ఖనిజాల సదస్సులో ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు ప్రదానం చేసిన రాష్ట్రీయ ఖనిజ్ వికాస్ పురస్కారాల విశేషాలను ఈ సదస్సులో ప్రదర్శించారు. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి దేశంలో ఖనిజ ఉత్పత్తిని పెంచేందుకు గనుల అన్వేషణ, వేలం, నిర్వహణలో చొరవ చూపే రాష్ట్రాలను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయి అవార్డులు 'రాష్ట్రీయ ఖనిజ్ వికాస్ పురస్కార్'ను ఈ ఏడాది ప్రారంభంలో గనుల మంత్రిత్వ శాఖ అందించింది. 2019 -20, 2020-21 లకు కలిసి కేటగిరీ - I: ఇనుప ఖనిజం, సున్నపురాయి మరియు బాక్సైట్:, కేటగిరీ - II: ఇతర ఖనిజాలు, మైనర్ ఖనిజాలు కాకుండా ఇతర ఖనిజాలు, ఐరన్ బాక్సైట్ మరియు సున్నపురాయి, మరియు కేటగిరీ-III: మైస్,గ్రానైట్ వంటి మైనర్ ఖనిజాలు మార్బుల్ మొదలైన మూడు విభాగాలలో అవార్డులు ఇవ్వబడ్డాయి. అవార్డులలో ట్రోఫీ, ఫలకం మరియు నగదు పురస్కారాలు ఉన్నాయి. 1వ, 2వ మరియు 3వ బహుమతి విజేతలకు వరుసగా 3 కోట్లు, 2 కోట్లు మరియు 1 కోట్ల నగదు పురస్కారాలు అందించబడ్డాయి. మొత్తం నగదు పురస్కారం రూ. కోటి జాతీయ అవార్డు మరియు ప్రోత్సాహకాల రూపంలో గనుల మంత్రిత్వ శాఖ ద్వారా ఢిల్లీలో జూలై 2022లో ప్రదానం చేయబడింది.

బొగ్గు మంత్రిత్వ శాఖ 10 సెప్టెంబర్ 2022న జాతీయ సమావేశాలను నిర్వహిస్తుంది. బొగ్గు రంగంలో సంస్కరణలు మరియు వాటి ప్రభావం, బొగ్గు గనుల కోసం భూసేకరణ, బొగ్గు సరఫరా రవాణా మరియు కేటాయించిన బొగ్గు గనుల నిర్వహణ వంటి అంశాలను సమావేశ చర్చనీయాంశాలుగా ప్రణాళిక ను రూపొందించారు

గనుల మంత్రుల జాతీయ సమావేశం ఖనిజ రంగాన్ని 'ఆత్మ నిర్భర్'గా మార్చడం కోసం స్థిరమైన గనుల రంగ అభివద్ధి ని ప్రోత్సహించే దిశలో మరో అడుగు. రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వం పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే ఈ అమృత్ కాల్ లో స్వావలంబన స్వయంసమృద్ధి లక్ష్యం నెరవేరుతుంది.

విశాఖ సమాచారమ్
శనివారం 10-9-2022

# రంగుల వల

సమకాలీన సమాజంలో అత్యంత ప్రభావితం చేయగల మాధ్యమం సినిమా. కదిలే బొమ్మలు మనిషిని పరవశింప చేయడమే కాదు, కలల ప్రపంచాన్నే సృష్టించగలవు. అనాదిగా ప్రదర్శితమౌతున్న నాటకాలు, నృత్యాలు, కథాకాలక్షేపాలు, తోలుబొమ్మలాటలు వంటి ఎన్నో కళలను సాంకేతిక పరిజ్ఞానంతో మేళవించి, ప్రజల ముందుంచగలది సినిమా. సినిమాకు సంబంధించిన కథ, కథనం సమకాలీన సమాజం నుంచే స్వీకరిస్తారు గనుకనే అందులోని పాత్రలు, వాటి స్వభావాలు మంచిగానో, చెడ్డగానో సామాన్య ప్రజలపై ఏదోకమేర ప్రభావం చూపుతాయి. చాలా సందర్భాల్లో సినిమాల్లోని పాత్రలు నీడలా మనను వెన్నాడతాయి. అయితే, ఆయా వ్యక్తుల మానసిక స్థితిని బట్టి కొన్ని పాత్రలకు బాగా కనెక్ట్ అవుతుంటారు. ముఖ్యంగా యువతపై సినిమా హీరోల ప్రభావం ఎక్కువ. సినిమాలోని హీరో, హీరోయిన్ లేదా విలన్ మాదిరిగా వారి మేనరిజంను అనుకరించడం, వారి స్వభావాన్ని ఆవాహన చేసుకోవడం పరిపాటి. తెరపై కదలాడే పాత్రలు ప్రేక్షకులను కథలో భాగస్వాముల్ని చేస్తాయి. తెరపై హీరో డైలాగ్స్, స్టైల్స్, డాన్సులు, ఫైట్లు, సిక్స్‌ప్యాక్‌లు నిజ జీవితంలోనూ భాగమౌతాయి. అమ్మాయిలైతే... హీరోయిన్లను అనుకరిస్తూ, నాజూకుగా వుండాలని, ఆ తరహా డ్రెస్సులు, మేకప్‌లు చేసుకోవాలని కలలు కంటారు.

సినిమాల ప్రభావం తెలుగువారిపై ఎక్కువ. కళ, నటన, పెట్టుబడి, వ్యాపారం, రాజకీయం, మనోవిజ్ఞానం, సృజనాత్మకత ఇలా ఎన్నో అంశాలు సినిమాగా రూపు దిద్దుకుంటాయి. కొంత నిజం, కొంత ఊహ, కొంత మాయాజాలం...అన్నీ కలగలిసిన రంగుల కల సినిమా. 'జీవితం బంగారం లాంటిదైతే...అందులో మనకు కావలసినంత మాత్రమే తీసుకుని రమణీయంగా తయారు చేసుకునే ఆభరణం లాంటిది కథ' అంటాడు మధురాంతకం రాజారాం. ఇతివృత్తం గురించి చెబుతూ-'మనం మట్టి తీసుకుంటే మట్టిపాత్ర, బంగారం తీసుకుంటే బంగారుపాత్ర తయారవుతాయి' అంటాడు పోరంకి దక్షిణామూర్తి. సమాజంలో ఎదురయ్యే అనుభవాలను అందంగా అనుభూతి కలిగించేలా చెప్పేది కథ అయితే, ఆ కథను పాత్రలుగా మలిచేది సినిమా. కానీ కొన్ని సినిమాలు జిమ్మిక్కులతో యువతను వెర్రెక్కిస్తాయి. అప్పట్లో యువతను ఉర్రూతలూగించిన ఒక సినిమాను చూసిన యువకులంతా షర్ట్ చేతులు పైకి తొయ్యటం, సైకిల్ చైన్‌లతో కొట్టుకోవటం చేసారు. ఆ తర్వాత మరో సినిమాలో హీరో... మెడికల్ కాలేజీలో అధ్యాపకుడుగా, డాక్టర్‌గా మద్యం మత్తులో వీరంగం సృష్టిస్తాడు. ఆ పాత్ర మెడిసిన్ చదువుతున్న కొందరు యువకులకు రోల్ మోడల్‌గా మారి, పోలీస్ స్టేషన్ వరకూ వెళ్లాల్సి వచ్చింది. తాజాగా మధ్యప్రదేశ్‌లో మూడక్షరాల బ్లాక్ బస్టర్ హిట్ సినిమాను చూసిన ఓ టీనేజర్...ఆ సినిమాలో హీరోలా తనూ ఫేమస్ కావాలనుకున్నాడట. అందుకోసం సీరియల్ కిల్లర్‌గా మారిపోయి, ఏకంగా ఐదు హత్యలకు పాల్పడ్డాడు. నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డులను లక్ష్యంగా చేసుకున్నాడు. చివరకు దొరికిపోయాడు. అయితే, తన తర్వాతి టార్గెట్ పోలీసులే అని విచారణలో తెలపడం కొసమెరుపు.

'పిల్లలు మన ఆస్తులకు వారసులు కాదు...మన విలువలకు వారసులవ్వాలి' అనేది ఓ సినిమాలో పాపులర్ డైలాగ్. నేటి విలువలను, వారసత్వాన్ని భవిష్యత్తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా వుంటుంది. గతంలో సినిమాలు సామాజిక కోణంలో, కుటుంబ విలువల నేపథ్యంలో వుండేవి. నేటి అనేక సినిమాలు అశ్లీలత, నేరాలను ప్రోత్సహించేవిగా, యువతను పెడదోవ పట్టించేవిగా వుంటున్నాయి. చెడుని యూత్ ఐకాన్‌గా చూపించే సినిమాల సంఖ్య ఎక్కువగా ఉంటున్నది. సినిమా ప్రారంభంలో మద్యం, హింస, అశ్లీలత నిషేధం అని హెచ్చరిక వేస్తారు. కానీ ఆ సినిమాలో అవన్నీ వుంటాయి. సినిమా చివరలో వాటివల్ల కలిగే నష్టం చూపిస్తారు. కానీ ఆయా పాత్రల స్వభావం యువత మనసులపై గట్టిగానే ముద్రితమౌతుంది. పర్యవసానంగా ఆ పాత్రల్లోకి పరకాయప్రవేశం చేస్తారు. సినిమాల్లో ఏ అంశాన్నయితే బలంగా చెబుతారో, అదే యువతను ఆకర్షిస్తోంది. సమాజానికి ఉపయోగపడే సందేశాత్మక చిత్రాలు, కుటుంబ సమేతంగా చూడగలిగే చిత్రాలు వచ్చినప్పుడు యువతరం కూడా అటువైపే అడుగులు వేస్తుంది. ఏ భాషా చిత్రాలైనా దీన్ని దృష్టిలో పెట్టుకునే రూపొందించాలి. సమాజ శ్రేయస్సుకు దోహదపడాలి.

# వికలాంగ బాలునికి తక్షణ సహాయం కోసం మంత్రి అమర్నాథ్ ఆదేశం

## జోరు వానలోనూ 'గడపగడపకు మన ప్రభుత్వం'

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కశింకోట మండలం గోకివానిపాలెంలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఒక వికలాంగ బాలుని చూసి చలించి, తక్షణం ఆ బాలునికి కావలసిన సహాయం అందించాలని అధికారులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశించారు. వికలాంగుబాలుని సాయం చేయమని ఆదేశించిన అమర్నాథ్ తీరు అందరినీ ఆకట్టుకుంది. గోకివానిపాలెంలో మనోజ్ అనే ఐదేళ్ల బాలుడు పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎటువంటి చలనం లేకుండా జీవనం సాగిస్తున్నాడు. రోజుకు కొద్దిపాటి అన్నం తింటునాడే తప్ప, ఉలుకు పలుకు లేకుండా పడి ఉన్నాడు. అతనికి వైద్య సహాయం అందించాలని ఆ బాలుని తల్లిదండ్రులు అనేకమంది చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. అయితే శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన మంత్రి గుడివాడ అమర్నాథ్ వద్దకు ఆ బాలుడిని తీసుకువచ్చారు. వెంటనే ఆయన స్పందించి ఆ బాలుడికి అందుతున్న వైద్య సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. తక్షణం వైద్య



సహాయం అందించడంతో పాటు, ప్రభుత్వం నుంచి వికలాంగ పెన్షన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బాలుని తల్లిదండ్రులు మంత్రి అమర్నాథ్ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో గడప గడపకు వెళ్లి లబ్ధిదారులకు హక్కు పత్రాలను అందచేశారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయాలేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ లక్షలాది మందికి సంక్షేమ పథకాలు అందజేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని అన్నారు. వీటితోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. జోరు వానలో కూడా అమర్‌నాథ్ గడప గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన సీమంతం కార్యక్రమంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, కసింకోట, అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుకలగా లక్ష్మీ గున్నయ్య నాయుడ్ను, గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లి బాబు, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, కసింకోట వైస్ ఎంపీపీ నమ్మి మీనా, గోకివాడ సర్పంచ్ రాజేశ్వరి, మలసాల కిషోర్, రమణ, గోకివాడ గోవింద్ , రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, నిమ్మదల రమేష్ నాయుడు, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్యాగాడ లక్ష్మి, లగిశెట్టి గణేష్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం విద్యాశాఖలో ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ఫేషియల్ అటెండెన్స్ యాప్ నుండి ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కమెడీ సుబ్బారావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మన్యం ప్రాంతంలో పాఠశాలలు సుదూరంలో ఉంటాయని ఉపాధ్యాయులు వాగులు, గడ్డలు, లోయలు, పర్వతాలు దాటుకొని పాఠశాలలకు వెళ్ళవలసి ఉంటుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫేషియల్ అటెండెన్స్ యాప్ వలన ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులు అగచాట్లు పడుతున్నారని ఆయన ప్రకటనలో గుర్తుచేశారు. ఫేషియల్ అటెండెన్స్



యాప్ స్ మంచిదే అయినప్పటికీ మన్య ప్రాంత పరిస్థితులను, వాతావరణ సమస్యలను దృష్టి లో పెట్టుకొని ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతాలలో సెల్ సిగ్నల్ సమస్య తీవ్రంగా ఉందని.. వాతావరణం కూడా అనుకూలించని ఈ తరుణంలో ఫేషియల్ అటెండెన్స్ యాప్ వలన ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఏజెన్సీ ప్రాంత భౌగోళిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మన్య ప్రాంత ఉపాధ్యాయులకు ఈ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫేషియల్ అటెండెన్స్ యాప్ వలన కలిగే ఇబ్బందులను ఇప్పటికే వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి నాయకత్వానికి తెలియ చేశానని వారు కూడా సానుకూలంగా స్పందించారని ఆయన ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయి నాయకత్వం విద్య శాఖ ఉన్నతాధికారులతో, ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆయన తెలియజేశారు.

# విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 3 కోట్లు అవినీతిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రైతుల సొమ్మును జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో స్వాహా చేసిన అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను తెలుగు రైతు డిమాండ్ చేసింది. అవినీతికి పాల్పడ్డారని మూడు కోట్లు దుర్వినియోగం అయినట్లు 51 ఎంక్వయిరీలో తేటతెల్లమైందని వారిపై చర్యలు తీసుకోకపోవడం విచారకరమని తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కిరెడ్డి రమణబాబు కార్యదర్శి గోకివాడ లోవ కృష్ణ బుద్ధ మహాలక్ష్మి నాయుడు విల్లూరి మాధవరావు కోట్ని రామకృష్ణ జిల్లా కలెక్టర్ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గం కూడా ఇంతవరకు సమావేశం కాకుండా దోషులను కాపాడాలని ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తుందని సీఈఓ రిటైర్మెంట్ బెనిఫిట్ కోటి రూపాయలు ఇచ్చారని విచారణ కొనసాగుతుండగా ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని నిబంధనలను ఉన్నప్పటికీ ప్రస్తుత పాలకవర్గం అవినీతిపరులకు కొమ్ము కాస్తుందని రమణ బాబు లోవకృష్ణ అన్నారు.విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఎక్కువ సహకార సంఘాలు అనకాపల్లి జిల్లాలోనే ఉన్నాయని అందువలన డిపాజిట్ చేసిన రైతులందరూ ఆందోళన చెందుతున్నారని దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ పాలకవర్గము పైన సీఈవో డివిఎస్ వర్మ జనరల్ మేనేజర్ దాసరి అన్నపూర్ణలపై చర్యలు తీసుకొని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ను కాపాడాలని మహాలక్ష్మి నాయుడు మాధవరావు రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# జగనన్న విదేశీ విద్యాదీవెనకు దరఖాస్తుల ఆహ్వానం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగనన్న విదేశీ విద్యా దీవెన క్రింద ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులైన విద్యార్థుల నుండి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి కె. రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పథకం క్రింద ప్రపంచంలో టాప్ 200 లోపు క్యూ.ఎస్. వరల్డ్ ర్యాంకులలో ఉన్న విదేశీ విశ్వవిద్యాలయాలు లేదా విద్యా సంస్థలలో పిజి, పీహెచ్‌డి, ఎమ్.బి.బి.ఎస్., అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ, కాపు విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తోందని, ఈవర్గాలకు చెందిన 35 యేళ్ళ లోపు వారు జగనన్న విదేశీ విద్యా దీవెనకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. డిగ్రీ, పిజి, ఇంటర్మీడియట్ లో 60 శాతం మార్కులు లేదా తత్సమాన గ్రేడ్ కలిగి ఉండాలన్నారు. ఎమ్.బి.బి.ఎస్., కోర్సుకు నీట్ లో అర్హత సాధించి ఉండాలన్నారు. ప్రపంచంలో టాప్ 100 లోపు ర్యాంకు గల విశ్వవిద్యాలయాలు/విద్యా సంస్థలలో ప్రవేశము పొందితే ప్రభుత్వమే మొత్తం (వందశాతం) శాతం ఫీజు చెల్లిస్తుందని, 101 నుండి 200 లోపు ర్యాంకు కలిగిన వాటిలో అడ్మిషన్ పొందితే రూ.50 లక్షలు లేదా 50 శాతం ఫీజులో ఏది తక్కువైతే అది ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు.

అర్హులైన విద్యార్థులు ఈ నెలాఖరు లోగా అనగా సెప్టెంబర్ 30వ తేదీలోగా https://jnanabhumi.ap.go.in/ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దీనిపై సందేహములు ఉన్నట్లయితే జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి కార్యాలయము, అనకాపల్లిలో కార్యాలయ పని వేళలలో సంప్రదించవచ్చన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 11వ వార్డు రాజీవ్ నగర్ లో ఆర్.జె బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు పురస్కరించుకొని శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహావిశాఖ నగర మేయర్ , వార్డు కార్పొరేటర్ గొలగాని హరి వెంకట్ కుమారి పాల్గొని ఆమె చేతుల మీదుగా భక్తులకు అన్నదానం ప్రసాదాన్ని వడ్డించారు. ఆమెతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్ , యూత్ బాయ్స్ పాల్గొన్నారు.



# వినాయకుని దర్శించుకున్న ఉమ్మిడి దాస్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వవార్డు, సంజయ్ గాంధీ కాలనీ లో వినాయక చవితి నవరాత్రులు సంజయ్ గాంధీ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. యూత్ కమిటీ ఆహ్వానం మేరకు వైసీపీ నాయకులు ఉమ్మిడి దాస్ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సంజయ్ గాంధీ కాలనీ యూత్ ప్రెసిడెంట్ ఎర్ర సంతోష్ , సెక్రెటరీ సిర వినయ్ యూత్ సభ్యులు తో కలిసి ఆయన కు శాలువా కప్పి తో సత్కరింసత్కరించారు . భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్న యూత్ ను దాస్ అభినందించారు.

# సంక్షేమానికి చెదరని చిరునామ వైసీపీ ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రజల అవసరాలు భాధలు తెలిసిన ప్రభుత్వం కాబట్టే ప్రతి గడపకు మేలు చేశామని, ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్లగలుగుతున్నామని, పంచాయతీరాజ్ మంత్రి ముత్యాల నాయుడు అన్నారు గవరపాలెం గ్రామం, కె.కోటపాడు మండలంలో రెండవ రోజు జోరు వానలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అట్టహాసం జరిగింది. తొలుత ప్రాథమిక పాఠశాల, మన బడి నాడ తొలి విడత 18.11 లక్షల రూపాయలతో ఆధునీకరించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి, అనంతరం గ్రామంలోని పలు అభివృద్ధి పనులు నిమిత్తం 20 లక్షల రూపాయల మంజూరు చేసినారు. దీర్ఘకాలిక రోగులను పరామర్శించి వారికి భరోసా అందించారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలో ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు ప్రతి గడపకు వెళ్ళి ప్రజలను పలకరించారు. గ్రామస్తులు సైతం వర్షాన్ని లెక్క చేయకుండా మంత్రి కి బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, ఎమ్మార్వో, ఎంపిడిఒ, మండల, గ్రామ స్థాయి అధికారులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దార్థ సోషల్ సర్వీసెస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వితరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేష న్ అధ్యక్షులు బల్లా నాగభూష ణము అధ్వర్యము లో శుక్రవారం స్థానిక ఎర్ర వారి వీధిలో ఉన్న సిద్ధార్ధ అసోసియేషన్ కార్యాలయంలో శ్రీ వినాయక చతుర్థి పర్వదిన ఉత్సవాలలో భాగముగ జరిగిన సేవా కార్యక్రమములో భాగంగా లయోలాఅనాథ వృద్ధుల శరణాలయములో వృద్ధుల ఆసరా నిమిత్తం 10 వేల రూపాయల విలువ చేసే బియ్యం, బల్లలు, వంట పాత్రలు, కంచాలు, గ్లాసులు, వాటర్ కేన్లు,దేవుని చిత్రపటాలు. లయోలా వృద్ధాశ్రమ నిర్వాహక చైర్మన్ దొడ్డి గణేశ్ కుమార్ కి సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూష ణము చేతుల మీదుగా వితరణ గావించి వారికి అందజేసారు.

ఈ కార్యక్రమములో బల్లా నాగభూష ణము మాట్లాడుతూ హిందువుల మొట్ట మొదటి పర్వదినం వినాయక చతుర్థి ఉత్సవాలలో భాగముగా పెందుర్తి లయోల అనాథ వృద్ధాశ్రమము లో గల సుమారు 45 మంది అనాథ వృద్ధులకు వారి ఆసరాఅవసరము నిమిత్తం ఈ వితరణ అన్నారు.ఈకార్యక్రమములో సభ్యులు శ్రీ అయితము శెట్టి రాజ్ కుమార్,.ఉపాధ్యక్షులు వినకోట నీలేశ్ గుప్తా,కార్యదర్శి ఉజ్జి సత్యనారాయణ,.సహాయ కార్య దర్శి అల్లాడ శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వరరావు, డేగల రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు తగరపువలస రోడ్లు జలమయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తగరపువలస లో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. సంగివలస సబ్బివాని పేట, ఆద ర్శ నగ ర్, శ్రీనగర్ కొండ పేట త ది తర ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో ఈ ప్రాంతాలలో నివసించే వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా రోడ్లు మరియు కాలువలు కలసి పోవడంతో ఇంటినుంచి బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి.

# పిల్లలు ఈ ఆసనాలు వేస్తే.. స్ట్రాంగ్‌గా ఉంటారు



ఈ రోజుల్లో పిల్లలకు బయటుకు వెళ్లి ఆడుకోవడం తగ్గించేశారు. రోజంతా మొబైల్, ట్యాబ్‌లను చూస్తూ, వీడియో గేమ్‌లు ఆడుతూ రోజు గడిపేస్తున్నారు. దీనివల్ల ఏకాగ్రత లోపించడం, ఒత్తిడి, కంటి సమస్యలు వస్తున్నాయి. చిన్నారుల ఎదుగుదలకు పోషకాహారం మాత్రమే కాదు.. ఫిజికల్ యాక్టివిటీ కూడా ఎంతో అవసరం. చిన్న పిల్లలకు శారీరక శ్రమ లేకపోతే.. ఊబకాయం సమస్య వచ్చే అవకాశం ఉంది. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు యోగా సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. యోగాసనాలు పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రోజంతా మొబైల్ ఫోన్లలో మునిగిపోయే పిల్లలకు.. ఒక డైవర్షన్‌లా హెల్ప్ అవుతుంది. పిల్లలకు వివిధ రకాల ప్రాణాయామాలు, సులభమైన ఆసనాలు నేర్పడం వల్ల ఏకాగ్రత, శారీరక శ్రమ, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు.

**ఏలాంటి లాభాలు ఉంటాయి..?**

పిల్లుల యోగా చేస్తే స్టామినా పెరుగుతుంది. పిల్లల మనస్సు-కండరాల అనుసంధానాన్ని మెరుగుపరచడంలో యోగా సహాయపడుతుంది.

పిల్లవాడు ఒంటికాలిపై నిలబడటానికి ఇబ్బంది పడినా, మానసికంగా స్థిరంగా ఉన్నప్పుడు అతను అన్ని విషయాలను త్వరగా నేర్చుకుంటాడు.

యోగా పిల్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. పిల్లలలో భావోద్వేగ స్వీయ నియంత్రణ, దృష్టిని మెరుగుపరచడంలో యోగా సహాయపడుతుంది.

**భ్రమరీ ప్రాణాయామం** : దీనిని హమ్మింగ్ బీ బ్రీత్ అని కూడా పిలుస్తారు. ఇది నాడీ వ్యవస్థను ప్రశాంతపరుస్తుంది. మీ అంతర్గత స్వభావంతో కనెక్ట్ అవ్వడంలో మీకు సహాయపడే ప్రశాంతమైన శ్వాస ప్రక్రియ. ఈ ప్రాణాయామం మనస్సును ప్రశాంతపరుస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. భ్రమరీ ప్రాణాయామం రోజు ప్రాక్టిస్ చేస్తే ఒత్తిడి, ఆందోళన దూరమవుతాయి. ఇది లాలాజలాన్ని ఉత్పత్తి చేసి జీర్ణక్రియను పెంచుతుంది. కండరాలు బలపడతాయి.

**ఎలా చేయాలి..** పద్మాసనం లేదా సుఖాసనంలో కూర్చోవాలి. అర చేతులను ముఖం మీద ఆనించి.. చూపుడు వేళ్లతో కళ్ల మీద నెమ్మదిగా నొక్కాలి. మధ్య వేళ్లను ముక్కు పక్కల, ఉంగరం వేళ్లను పెదాల మీద, చిన్నవేళ్లను నోరు కింద తాకించి ఉంచాలి. బొటన వేళ్లతో నెమ్మదిగా చెవులను మూయాలి. ఇప్పుడు ముక్కుతో గాఢంగా శ్వాస తీసుకొని, మ్..మ్.. అని శబ్దం చేస్తూ గాలిని వదలాలి.

**శీతలీ ప్రాణాయామం** : ఈ ప్రాణాయామం శరీరాన్ని చల్లబరుస్తుంది. యోగాసనాలు అభ్యాసం చేసి తర్వాత చివరగా ఇది చేస్తారు. ఈ ప్రాణాయామం కోపాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. అజీర్తి సమస్యను పరిష్కరిస్తుంది. ఆకలి, దాహాన్ని తగ్గిస్తుంది. చర్మ మంటను నయం చేస్తుంది. నోరు, గొంతు, ముక్కు సమస్యలను ఈ ప్రాణాయామం చికిత్స చేస్తుంది. శీతలీ ప్రాణాయామం ఎండోక్రైన్ గ్రంథి పనితీరును మెరుగుపరుస్తుంది.

**ఎలా చేయాలి..** మీ చేతలు మోకాళ్లపై ఉంచి సుఖసన, పద్మాసనలో కూర్చోండి. నాలికను ముందుకు చాపి, గొట్టంలా మడిచి నోటి ద్వారా, లోతైన శ్వాస లోనికి పీల్చి, నోరు మూయాలి. తరువాత గాలిని ముక్కు రంధ్రాల ద్వారా బయిటికి వదలండి. అయితే ఈ ఆసనం వేసవి కాలంలో చేయాలి. చలికాలంలో ఎక్కువగా చేయకూడదు.

**భస్త్రిక ప్రాణాయామం..** ఈ ఆసనం పిల్లలకు చాలా మంచిది. భస్త్రిక ప్రాణాయామం వల్ల మెదడుకు ఎక్కువ ఆక్సిడన్ అందుతుంది. చేతి, కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాళ్లకు, వీపుకు మంచి వ్యాయామాన్ని అందిస్తుంది. భుజాలను రిలాక్స్ చేస్తుంది. భస్త్రిక ప్రాణాయామం మానసిక, శారీరక ఆరోగ్యానికి మేలు చేస్తుంది

**ఏలా చేయాలి..** ప్రశాంతమైన వాతావరణంలో యోగా మ్యాట్‌పై కూర్చొని వెన్నెముకను, మెడను నిటారుగా ఉంచాలి. కడుపులో ఉండే కండరాలను రిలాక్స్‌గా ఉంచి, నాలుగు సార్లు శ్వాసను వేగంగా తీసుకొని, వదలాలి. తర్వాత ఒకసారి గాఢంగా శ్వాస తీసుకోవాలి. ఊపిరిని తీసుకునేటప్పుడు, వదిలేటప్పుడు మధ్య సెకండ్ గ్యాప్ ఉండకూడదు. ఈ మొత్తం ప్రక్రియను చేసేటప్పుడు డయాఫ్రమ్ భాగాన్ని మీరు ఫీల్ అవ్వాలి.

**తడాసనం..** తడాసనం గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ భంగిమ కాలి కండరాల బలాన్ని పెంచుతుంది. చిన్నారులు ఈ ఆసనం వేస్తే.. కండరాలు సాగడంతోపాటు, ఎత్తు కూడా పెరుగుతారు. తడాసనం అభ్యాసం చేస్తే.. ఏకాగ్రత పెరుగుతుంది.

**ఎలా చేయాలి..** పాదాలను కొంచెం దూరంగా ఉంచి నిల్చోవాలి. ఇప్పుడు శ్వాస పీల్చుకోండి. తరువాత తల మీదుగా చేతులను పైకి ఎత్తాలి. పైకి ఎదురుగా ఉన్న అరచేతులతో వేళ్లను ఇంటర్‌లాక్ చేయండి. శ్వాస వదులుతూ భుజాలను చెవుల వైపు పైకి లేపండి. మీ భుజాలను వెనుకకు రోల్ చేసి వెన్నెముక వెపు తిప్పండి. ఛాతీని పెద్దగా చేసి, భంగిమను బలోపేతం చేయండి. ముఖం, కంటి కండరాలన్నింటినీ రిలాక్స్ కోసం భంగిమను స్థిరంగా కొనసాగించండి. సాధారణ స్థితికి వచ్చి విశ్రాంతి తీసుకోండి.

**అదోముఖ శవాసనం..**

అదోముఖ శవాసనం వల్ల శరీరం బలంగా తయారవుతుంది. . ఈ భంగిమ చాలా సులభంగా అనిపిస్తుంది కానీ ఫ్లెక్సిబిలిటీ, బ్యాలెన్స్ అవసరం. ఈ ఆసనం ప్రాక్టిస్ చేస్తే.. చేతుల బలం పెరుగుతుంది. ఈ ఆసనం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది కాలు, చేయి, భుజాల కండరాలను బలపరుస్తుంది.

**ఎలా చేయాలి..** యోగా మ్యాట్‌పై బోర్లా పడుకోండి. తర్వాత చేతిని నేలపై ఉంచి.. బాడీని పైకి లేపాలి. తర్వాత పాదం మీద బరువు పెట్టి నిలబడాలి. మీ తలను క్రిందికి ఉంచి నెమ్మదిగా శ్వాస తీసుకోండి. మీ దృష్టిని శ్వాస మీద ఉంచండి.

# రుచి కోసం టేస్టింగ్ సాల్ట్ వేస్తున్నారా..?



వంటకాలు రుచిగా ఉండటానికి టేస్టింగ్ సాల్ట్ వాడుతుంటారు. ఇళ్లలో వంటకాల్లోనూ అజినోమోటో అని పిలిచే టేస్టింగ్ సాల్ట్ వాడకం ఉంటుంది. అయితే బయట హోటల్స్, రెస్టారెంట్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో దీని వాడకం ఎక్కువగా ఉంటుంది.

అజినోమోటో వాడకం వల్ల నాడీ వ్యవస్థ బలహీన పడుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. వైద్య నిపుణుల అభిప్రాయాల ప్రకారం, ప్రాథమికంగా రసాయన పదార్థం అయిన టేస్టింగ్ సాల్ట్ కలిపిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పార్కిన్సన్స్ లేదా అల్జీమర్స్ వ్యాధులకు కూడా కారణం కావచ్చు.


టేస్టింగ్ సాల్ట్ సాధారణ పేరు మోనోసోడియం గ్లుటామేట్. ఇది చైనీస్ ఫుడ్ మరియు వివిధ రకాల మసాలాలతో సహా దేశీయ ఆహారం మరియు ఫాస్ట్ ఫుడ్‌లో విస్తృతంగా వాడుతున్నారు. టేస్టింగ్ సాల్ట్ ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తినే వారికి ఇతర రుచులు అంతగా నచ్చవు. "చైనీస్" కాకుండా ఇతర ఆహారం వారికి తక్కువ రుచికరంగా అనిపించవచ్చు. వారు వివిధ సమస్యలపై దృష్టి కేంద్రీకరించలేరు. ఈ మోనోసోడియం గ్లుటామేట్ ఎక్కువగా తీసుకునే వ్యక్తులు చాలా త్వరగా చిరాకు పడతారు. టేస్టింగ్ సాల్ట్ మానవ శరీరం యొక్క కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది కాబట్టి వారు బాగా నిద్రపోలేరు. రుచి ఉప్పు కలిపిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వాంతులు, తలనొప్పి, నొప్పులు, అలసట, ఛాతీపై ఒత్తిడి మరియు గొంతులో, అర చేతుల్లో లేదా అరికాళ్ళలో మంటలు కూడా వస్తాయని ప్రొఫెసర్ ఫారోక్ చెప్పారు.

1. అజినోమోటో వాడకం సురక్షితమేనా? అజినోమోటో రుచిని పెంచుతుంది. ఇది సాధారణంగా ఆరోగ్యంపై దాని ప్రతికూల ప్రభావాలకు సంబంధించి చాలా వివాదాలతో చుట్టుముట్టబడుతుంది. ఇది ధమనులను అడ్డుకోవచ్చని కొందరంటే, గుండెపోటు వస్తుందని చాలా మంది అంటున్నారు.

2. MSG మరియు అజినోమోటో ఒకటేనా? అజినోమోటో లేదా MSG ( మోనోసోడియం గ్లుటామేట్) ప్రాథమికంగా అదే విషయాలు. ఉత్పత్తి పేరు MSG మరియు దీనిని తయారు చేసే జపనీస్ కంపెనీ పేరు అజినోమోటో. ఉత్పత్తి అజినోమోటో పేరుతోనే బాగా ప్రాచుర్యం పొందింది మరియు కంపెనీ తర్వాత ప్రత్యేకతను పొందేందుకు దానిని ట్రేడ్‌మార్క్ చేసింది. ఇది అత్యంత సాధారణ సహజంగా లభించే అమైనో ఆమ్లాలలో ఒకటి. MSG చెరకు, చక్కెర దుంపలు, సోడియం, కాసావా లేదా మొక్కజొన్న వంటి మొక్కల ఆధారిత పదార్థాలతో తయారు చేస్తారు. ఇది ఆసియా వంటకాలలో ముఖ్యమైన భాగం మరియు సాధారణంగా నూడుల్స్, ఫ్రైడ్ రైస్, సూప్ మొదలైన వాటికి జోడించబడుతుంది. 1908లో జపనీస్ రసాయన శాస్త్రవేత్త కికునే ఇకెడా గ్లుటామిక్ ఆమ్లం ఆహారానికి ప్రత్యేకమైన రుచికరమైన ఉమామి రుచిని ఇచ్చిందని గమనించిన తర్వాత దీనిని మొదట సృష్టించారు. అతను ఒక రకమైన తినదగిన సముద్రపు పాచి అయిన కొంబు నుండి ఒక నిర్దిష్ట రుచిని మళ్లీ సృష్టించడం ద్వారా ఈ రుచిని పెంచే సాధనాన్ని సృష్టించడానికి ప్రయత్నించాడు. తర్వాత 1909లో అజినోమోటో అనే జపనీస్ కంపెనీ MSGని వాణిజ్యపరంగా తయారు చేయడం మరియు విక్రయించడం ప్రారంభించినప్పుడు, ఈ సువాసన ఖ్యాతిని పొందింది.

3. ఇది మీ ఆరోగ్యానికి నిజంగా చెడ్డదా? ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (FDA) MSGని "సాధారణంగా సురక్షితమైనదిగా గుర్తించబడిన" ఆహార పదార్థంగా వర్గీకరించింది. ఇది MSG ప్రమాదకరమైనదిగా ధృవీకరించే అన్ని దావాలకు ముగింపు పలికింది. MSGని తక్కువ పరిమాణంలో ఉపయోగించాలని మరియు ఈ సువాసనను అధికంగా లేదా క్రమం తప్పకుండా ఉపయోగించడం మీ శరీరానికి హానికరం అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. MSG అనేది గ్లుటామిక్ యాసిడ్ తో తయారు చేయబడిన సువాసన, ఇది కూరగాయలు, జున్ను, టమోటాలు, చేపలు, మాంసం, గుడ్లు, కాయధాన్యాలు మరియు ఇతర పాల ఉత్పత్తులలో కనిపించే సాధారణ అమైనో ఆమ్లం. MSG కూడా మాంసాహారం కాదు. ఎందుకంటే ఇది సహజంగా లభించే పదార్థాలను ఉపయోగించి సృష్టించబడిన రసాయన ఉత్పత్తి. టేస్టింగ్ సాల్ట్ కలిపిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వాంతులు, తలనొప్పి, నొప్పులు, అలసట, ఛాతీపై ఒత్తిడి మరియు గొంతులో, అర చేతుల్లో లేదా అరి కాళ్ళలో మంటలు కూడా వస్తాయని వైద్యులు చెబుతున్నారు. ప్రజలు పార్కిన్సన్స్ వ్యాధి లేదా అల్జీమర్స్ వ్యాధి మరియు ఇతర వ్యాధులను అభివృద్ధి చేయవచ్చు. దేశంలో అమ్ముడవుతున్న పొటాటో చిప్స్‌లో, ఫ్రైడ్ చికెన్ లో అనుమతించిన దగిన పరిమితికి మించి మోనోసోడియం గ్లుటమేట్ వాడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. పరిమితికి మించి అజినోమోటో వాడకం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# యాంటీబయోటిక్స్‌ను అధికంగా తీసుకుంటున్న భారతీయులు..



లాన్సెట్ రీజినల్ హెల్త్-ఆగ్నేయాసియా నిర్వహించిన పరిశోధన ప్రకారం, భారతదేశంలో యాంటీబయాటిక్స్ వాడకం విపరీతంగా ఆందోళకర రీతిలో పెరిగింది.

లాన్సెట్ అధ్యయనం మరొక విషయాన్ని కూడా వెల్లడించింది. భారతీయులు ఎక్కువగా అజిత్రోమైసిన్ 500mg (7.6 శాతం) టాబ్లెట్ ను యాంటీబయోటిక్ గా తీసుకుంటున్నారు. ఆ తర్వాత సెఫిక్సైమ్ 200 mg టాబ్లెట్ (6.5 శాతం) ఉందని కనుగొన్నారు.

ఈ సందర్భంగా అసలు యాంటీబయాటిక్స్ అంటే ఏమిటి.. ఎందుకు వాటిని వాడతారు.. ఎక్కువగా వాడటం వల్లే వచ్చే ఆరోగ్య సమస్యలు ఏమిటి..

యాంటీబయాటిక్స్ అంటే ఏమిటి? యాంటీబయాటిక్స్ కొన్ని ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తివంతమైన మందులు. సరిగ్గా ఉపయోగించినప్పుడు ప్రాణాలను కాపాడతాయి. అవి బ్యాక్టీరియాను పునరుత్పత్తి చేయకుండా ఆపుతాయి లేదా వాటిని నాశనం చేస్తాయి. బ్యాక్టీరియా గుణించడం మరియు లక్షణాలను కలిగించే ముందు, రోగనిరోధక వ్యవస్థ సాధారణంగా వాటిని చంపగలదు. తెల్ల రక్త కణాలు హానికరమైన బ్యాక్టీరియాపై దాడి చేస్తాయి. లక్షణాలు సంభవించినప్పటికీ, రోగనిరోధక వ్యవస్థ సాధారణంగా సంక్రమణను ఎదుర్కోగలదు మరియు పోరాడగలదు. అయితే, కొన్నిసార్లు, హానికరమైన బ్యాక్టీరియా సంఖ్య అధికంగా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ వాటన్నింటితో పోరాడలేదు. ఈ సందర్భంలో యాంటీబయాటిక్స్ ఉపయోగపడతాయి. మొదటి యాంటీబయాటిక్ పెన్సిలిన్. పెన్సిలిన్ ఆధారిత యాంటీబయాటిక్స్, యాంపిసిలిన్, అమోక్సిసిలిన్ మరియు పెన్సిలిన్ జి వంటివి వివిధ రకాల ఇన్ఫెక్షన్‌లకు చికిత్స చేయడానికి కొంత కాలంగా అందుబాటులో ఉన్నాయి.

యాంటీబయాటిక్ నిరోధకతకు కారణమేమిటి? మనుషులకు, జంతువులకు సోకే బ్యాక్టీరియాపై క్రమంగా యాంటీ బయోటిక్స్ ప్రభావం చూపడం తగ్గిపోతోంది. యాంటీబయోటిక్స్ ను ఎదుర్కొనే శక్తిని బ్యాక్టీరియాలు సాధిస్తాయి. దీని వల్ల యాంటీబయోటిక్స్ వాడటం వల్ల హానికారక బ్యాక్టీరియో పూర్తిగా తొలగిపోదు. బాక్టీరియా ఔషధాలకు రోగనిరోధక శక్తిని పొందినప్పుడు మరియు యాంటీబయాటిక్స్ v వాటి పెరుగుదలను చంపలేవు, ఆపలేవు. అలా బ్యాక్టీరియాకు రెసిస్టెంట్ పవర్ వస్తుంది. ఇది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం చాలా కష్టతరం చేస్తుంది.

యాంటీబయాటిక్స్ ఎలా పని చేస్తాయి? వివిధ రకాల యాంటీబయాటిక్‌లు ఉన్నాయి, ఇవి రెండు మార్గాలలో ఒకదానిలో పనిచేస్తాయి: పెన్సిలిన్ వంటి బాక్టీరిసైడ్ యాంటీబయాటిక్ బ్యాక్టీరియాను చంపుతుంది. ఈ మందులు సాధారణంగా బ్యాక్టీరియా కణ గోడ ఏర్పడటానికి లేదా దాని కణ విషయాలలో జోక్యం చేసుకుంటాయి. బాక్టీరియోస్టాటిక్ బ్యాక్టీరియాను గణనీయంగా వృద్ధి చెందకుండా ఆపుతుంది.

యాంటీబ్యాక్టీరియా వాడకం బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ చికిత్స కోసం డాక్టర్ యాంటీబయాటిక్స్ సూచిస్తారు. ఇది వైరస్లకు వ్యతిరేకంగా ప్రభావవంతంగా ఉండదు. ఇన్ఫెక్షన్ బాక్టీరియా లేదా వైరల్ అని తెలుసుకోవడం దానిని సమర్థవంతంగా చికిత్స చేయడంలో సహాయపడుతుంది. వైరస్‌లు సాధారణ జలుబు మరియు ఫ్లూ వంటి చాలా ఎగువ శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్‌లకు (URTIలు) కారణమవుతాయి. ఈ వైరస్‌లకు వ్యతిరేకంగా యాంటీబయాటిక్స్ పనిచేయవు. వ్యక్తులు యాంటీబయాటిక్స్‌ను ఎక్కువగా వాడితే లేదా వాటిని తప్పుగా ఉపయోగిస్తే, బ్యాక్టీరియా నిరోధకంగా మారవచ్చు. బాక్టీరియం దాని రక్షణను మెరుగు పరచగలిగినందున, ఆ రకమైన బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా యాంటీబయాటిక్ తక్కువ ప్రభావవంతంగా మారుతుందని దీని అర్థం.

యాంటీబయాటిక్స్ వల్ల దుష్ప్రభావాలు, డయోరియా, వికారం, వాంతులు, దద్దుర్లు, కడుపు నొప్పి, కొన్ని యాంటీబయాటిక్స్ లేదా దీర్ఘకాల వినియోగంతో, నోటి, జీర్ణాశయం మరియు యోని యొక్క ఫంగల్ ఇన్ఫెక్షన్లకు కారణం అవుతాయి. సల్ఫోనామైడ్లను తీసుకున్నప్పుడు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. రక్తం గడ్డకట్టడం, కొన్ని సెఫాలోస్పోరిన్‌లను తీసుకున్నప్పుడు, టెట్రాసైక్లిన్‌లను తీసుకునేటప్పుడు సూర్యరశ్మికి సున్నితత్వం ఏర్పడి దద్దుర్లు, మంట పుడుతుంది. రక్త రుగ్మతలు, ట్రిమెథోప్రిమ్ తీసుకున్నప్పుడు చెవుడు, ఎరిత్రోమైసిన్ మరియు అమినోగ్లైకోసైడ్లను తీసుకున్నప్పుడు కొందరు వ్యక్తులు, ముఖ్యంగా వృద్ధులు, పేగు మంటను అనుభవించవచ్చు. ఇది తీవ్రమైన, రక్తపు విరేచనాలకు దారితీస్తుంది. తక్కువ సందర్భాల్లో పెన్సిలిన్స్, సెఫాలోస్పోరిన్స్ మరియు ఎరిత్రోమైసిన్ కూడా ప్రేగులకు మంట కలిగిస్తాయి.

అలెర్జీ కొందరు వ్యక్తులు యాంటీబయాటిక్స్‌కు, ముఖ్యంగా పెన్సిలిన్లకు అలెర్జీ ప్రతిచర్యను అభివృద్ధి చేయవచ్చు. దుష్ప్రభావాలలో దద్దుర్లు, నాలుక మరియు ముఖం వాపు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండవచ్చు. యాంటీబయాటిక్స్‌కు అలెర్జీ ప్రతిచర్యలు తక్షణం లేదా ఆలస్యం కావచ్చు. యాంటీబయాటిక్‌కు అలెర్జీ ప్రతిచర్య ఉన్న ఎవరైనా తప్పనిసరిగా వారి డాక్టర్ లేదా ఫార్మసిస్ట్‌కు తెలియజేయాలి. యాంటీబయాటిక్స్‌కు ప్రతిచర్యలు తీవ్రమైనవి మరియు కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. వాటిని అనాఫిలాక్టిక్ ప్రతిచర్యలు అంటారు. కాలేయం లేదా మూత్రపిండాల పనితీరు తగ్గిన వ్యక్తులు యాంటీబయాటిక్స్ ఉపయోగించినప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇది వారు ఉపయోగించగల యాంటీబయాటిక్స్ రకాలను లేదా వారు స్వీకరించే మోతాదును ప్రభావితం చేయవచ్చు. అదే విధంగా, గర్భవతిగా ఉన్న లేదా తల్లిపాలు ఇస్తున్న స్త్రీలు తీసుకోవాల్సిన ఉత్తమ యాంటీబయాటిక్స్ గురించి డాక్టర్‌తో మాట్లాడాలి.

పరస్పర చర్యలు యాంటీబయాటిక్ తీసుకునే వ్యక్తులు ముందుగా డాక్టర్‌తో మాట్లాడకుండా ఇతర మందులు లేదా మూలికా ఔషధాలను తీసుకోకూడదు. కొన్ని OTC మందులు యాంటీబయాటిక్స్‌తో కూడా సంకర్షణ చెందుతాయి. విరేచనాలు మరియు వాంతులు అనుభవించే వ్యక్తులు లేదా అనారోగ్యం సమయంలో వారి నోటి గర్భనిరోధకం తీసుకోని కడుపు నొప్పి కారణంగా దాని ప్రభావం తగ్గుతుందని కనుగొనవచ్చు.

# స్టూడెంట్స్ ఈ 5 ఫుడ్స్ తప్పనిసరిగా తీసుకోవాలి



విద్యార్థులంటే ఎదిగే వయసు. చదువలతో కుస్తీ పడే ఈ వయసులో మెదడు చురుగ్గా పనిచేస్తేనే బాగా చదువుకోగలరు. చదివింది బాగా గుర్తుంచుకోగలరు. కాబట్టి విద్యార్థులకు సంపూర్ణ పోషకాహారం చాలా అవసరం. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా పూర్తి ఆరోగ్యంతో ఉండాలంటే డైట్‌లో తప్పనిసరిగా ఉండాల్సిన ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**నట్స్ అండ్ సీడ్స్** : నట్స్ అండ్ సీడ్స్‌లో విటమిన్ ఇ, జింక్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, హెల్తీ ఫ్యాట్, ప్రొటీన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. వీటిని తీసుకోవడం ద్వారా రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారు. విద్యార్థులు వీటిని స్నాక్‌గా తీసుకోవచ్చు. కొన్ని అధ్యయనాల ప్రకారం నట్స్ అండ్ సీడ్స్ మెదడు చురుగ్గా ఉండటంలో దోహదపడు తాయి. వాల్‌నట్స్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల జ్ఞాపక శక్తితో పాటు నాన్ వెర్బల్ రీజనింగ్ వంటి స్కిల్స్ పెరుగుతాయని చెబుతారు.

**ఎగ్స్**: ఎగ్స్ మీ మెదడు ఆరోగ్యంగా ఉండేందుకు చాలా దోహదపడుతాయి. ఇందులో బీ6, బీ12, ఫొలెట్, కొలిన్ సమృద్ధిగా ఉంటాయి. అలాగే సెలేనియం, లుటెన్, కారోటెనాయిడ్ పిగ్మెంట్ వంటి పోషకాలు ఉంటాయి. అందుకే ఎగ్స్‌ను మల్టి విటమిన్స్ అంటారు. మానసిక ఆరోగ్యానికి ఇవి చాలా ఉపయోగపడుతాయి. ఎగ్ ఎల్లో, వైట్ రెండూ తీసుకున్నప్పుడే సంపూర్ణ పోషకాలు లభిస్తాయి.

**ఫ్యాటీ ఫిష్**: చేపల్లో ఒమెగా 3s పుష్కలంగా ఉంటాయి. ఇది మెదడు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. చేపలు తరచూ తీసుకోవడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.

**బెర్రీ అండ్ బీట్స్**: బెర్రీలు, దుంపల ద్వారా శరీరానికి నైట్రిక్ యాక్సైడ్ అందుతుంది. ఇది మెదడు చురుగ్గా పనిచేసేందుకు దోహదపడుతుంది. అంతేకాదు,రక్త ప్రసరణకు, నాడీ వ్యవస్థ సరిగా పనిచేసేందుకు దోహదపడుతుంది. విద్యార్థులు మీల్స్‌తో పాటు రోస్టెడ్ బీట్స్ లేదా బీట్స్ జ్యూస్ తీసుకుంటే ఎనర్జిటిక్‌గా ఉండటంతో పాటు మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

**వెజిటేబుల్స్**: గ్రీన్ వెజిటేబుల్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. రెగ్యులర్ డైట్‌లో గ్రీన్ వెజిటేబుల్స్ చేర్చుకుంటే మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ఆకు కూరలు, బ్రకోలీ, పెప్పర్స్ , కొత్తిమీర వంటి వాటిని సలాడ్స్ రూపంలో లేదా మీల్స్ రూపంలో తీసుకుంటే విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు చాలా ఉపయోగపడుతాయి.

## యాలకులు రోజూ రెండు తింటే అదిరిపోయే బెనిఫిట్స్



మసాలా దినుసు యాలకుల్లో ఔషధ గుణాలతోపాటు ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఇవి ఆహార రుచిని పెంచడంతోపాటు మంచి సువాసనను కలిగి ఉంటాయి. అయితే.. వీటిని రెగ్యులర్‌గా తింటే.. మన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతోపాటు పలు అనారోగ్య సమస్యలు కూడా దూరమవుతాయని సూచిస్తున్నారు. ఏలకులను చాలామంది మౌత్ ఫ్రెషనర్‌గా తింటారు. వీటిని నమలడం వల్ల మన నోరు మొత్తం పూర్తిగా తాజాగా మారుతుంది. యాలకులలో విటమిన్ B6, విటమిన్ B3, విటమిన్ C, జింక్, కాల్షియం, పొటాషియం అలాగే ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. నోటి దుర్వాసనకు కారణమయ్యే జెర్మ్స్‌తో పోరాడడంలో యాలకులు సహాయపడతాయి. దీంతో దంతాలను కూడా శుభ్రపరుస్తాయి. రోజుకు రెండు, మూడు యాలకులు తింటే చాలామంచిదని నిపుణులు పేర్కొంటున్నారు.

# దివ్యాంగుల రుణాలకు దరఖాస్తుల స్వీకరణ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** దివ్యాంగులకు రుణాలు మంజూరుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు యం.కిరణ్ కుమార్ తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన జాతీయ దివ్యాంగుల ఆర్థిక మరియు అభివృద్ధి సంస్థ (NHFDC) 2022 - 23 సంవత్సరానికి దివ్యాంగులకు రుణాలు మంజూరుకు నిర్ణయించిందన్నారు. జిల్లాకు కోటి రూపాయలు కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన వంద మందికి రుణాలు మంజూరు చేయుటకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. రుణాలు పొందుటకు ఈ నెల 12వ తేదీ లోగా అర్హులైన దివ్యాంగులు దరఖాస్తులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో, మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో లేదా విభిన్న ప్రతిభావంతుల జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. చిన్న వ్యాపారాలు చేయుటకు, ఉన్న వ్యాపారం అభివృద్ధి చేయుటకు రుణం మంజూరు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. మంజూరు అయిన రుణము మొత్తం వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని, ఎటువంటి సబ్సిడి ఉండదని ఆయన స్పష్టం చేశారు. రూ.10 వేల నుండి 50 వేల వరకు 5 శాతం వడ్డీతో, రూ.50 వేల నుండి 5 లక్షల వరకు 6 శాతం వడ్డీతో రుణం మంజూరు జరుగుతుందని ఆయన వివరించారు. రుణాలు పొందుటకు దివ్యాంగులు 40 శాతం అంగవైకల్యం కలిగి ఉండాలని, 18 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని చెప్పారు. మానసిక దివ్యాంగులు అయితే 14 సంవత్సరాలకు అర్హత కలిగి ఉంటారని ఆయన అన్నారు. ధరఖాస్తుతో పాటు సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు, విద్యా, శిక్షణా ధృవీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం కాపీ, అంగవైకల్యం కనిపించేలా 2 పాస్ పోర్టు సైజు ఫోటోలు, లక్ష రూపాయలు పైబడిన రుణానికి సంబంధిత పరిశ్రమల శాఖ నుండి ప్రాజెక్టు రిపోర్టు సమర్పించాలని ఆయన చెప్పారు.

లక్ష రూపాయల రుణానికి కనీసం 5 సంవత్సరాల సర్వీసు కలిగి ఉన్న ఒక ప్రభుత్వ ఉద్యోగి ష్యూరిటి ఉండాలని, రెండు లక్ష రూపాయలు దాటిన రుణానికి కనీసం 10 సంవత్సరాల సర్వీసు కలిగి ఉన్న ప్రభుత్వ ఉద్యోగి ష్యూరిటి ఉండాలని, బ్యాంకు గ్యారెంటీ లేదా ఆస్తి తాలుకా ఒరిజనల్ దస్తావేజులు ష్యూరిటిగా పెట్ట వచ్చుని ఆయన చెప్పారు. ఎస్.సి, ఎస్.టి, బిసి, మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని సహాయ సంచాలకులు తెలిపారు. దివ్యాంగులైన మహిళలకు వడ్డీలో ఒక శాతం రిబేట్ ఇవ్వడం జరుగుతుందని, లక్ష రూపాయల వరకు రుణాలను తిరిగి చెల్లించుటకు మూడు సంవత్సరాల కాల పరిమితి, 5 లక్ష రూపాయల వరకు రుణానికి 5 సంవత్సరాల కాల పరిమితి నిర్ణయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జాయింట్ కలెక్టరు లేదా ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు, జిల్లా మేనేజరు జాయింట్ బ్యాంకు అకౌంట్ కు ఇసిఎస్ చేయాలని, లబ్ధిదారుడు సంతకము చేసిన మూడు చెక్కులు సమర్పించాలని తెలిపారు. దరఖాస్తులు పరిశీలన, ఎంపిక, రుణ మంజూరు కార్యక్రమం జాయింట్ కలెక్టరు అధ్యక్షతన జిల్లా స్క్రీనింగ్ కమిటీ ద్వారా జరుగుతుందని ఆయన చెప్పారు. ఇతర వివరాలకు కార్యాలయపు ఫోన్ నెం. 08942 240519 కు సంప్రదించ వచ్చని చెప్పారు.

# రెండవ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గాదెలవలస సచివాలయం పరిధిలో రెండవ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను నేరుగా వారి గడపవద్దనే కలుసుకుని వారు పొందిన సంక్షేమ పథకాలను మరొకసారి గుర్తుచేస్తూ ప్రజలందరి వద్ద నుంచి పెద్ద యెత్తున ఆశీర్వాదములు తీసుకుంటున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావుసీతానగరం రూరల్: సీతానగరం మండలం గాదెలవలస గ్రామంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు పునః ప్రారంభించి చినఅంకళాం, సుభద్ర సీతారామపురం గ్రామాలలో నిర్వహించి ప్రతీ గడపను గడపలను సందర్శించడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామం సర్పంచ్ బొన్నాడ అన్నపూర్ణ, సీనియర్ నాయకులు బొన్నాడ తిరుపతి రావు, ఎంపీటీసీ సభ్యులు వాకాడ ఉషారాణి, గ్రామం వైసిపి నాయకులు బొన్నాడ శివకుమార్, బొన్నాడ సత్యన్నారాయణ, పి అత్చుత, కార్యకర్తలు అందరూ కలిసి స్వాగతం పలికి పూలమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.

అనంతరం ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుతో కలిసి గ్రామం చిన్న వీది వద్ద నుంచి ప్రారంభించి బిసి, యాదవ కాలనీలలో ప్రతీ గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సహాయాన్ని వివరిస్తూ ప్రతీ ఒక్కరూ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని అందుకు మీ అందరి ఆశీర్వాదములు కావాలి అని ఎమ్మెల్యే ప్రజలను కోరడం జరిగినది. అనంతరం అక్కడి నుంచి చినఅంకళం, సుభద్ర సీతారాంపురం గ్రామాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో అర్హత కలిగి సంక్షేమ పథకాలు పింఛను, అమ్మ ఒడి, ఇంటిస్తలం, ఇల్లు, రేషన్ కార్డ్ ఇలా ప్రభుత్వం అందిస్తున్న 32 రకాల పథకాలలో ఏఒక్కటి పొందలేక పోతున్నా వారి వివరాలను అడిగి తెలుసుకుని వారికి అర్హత మేరకు సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే అధికారులచే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు, మండల జెడ్పీటీసీ సభ్యులు మామిడి బాబ్జీ, ఎంపీపీ బలగ రమణమ్మ, వైస్ ఎంపీపీ టి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బి శ్రీరాములు నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు బొంగు చిట్టి రాజు, అర్వి, పోల ఈశ్వర నారాయన, తెంటు వెంకట అప్పలనాయుడు, తాన్న రత్నాకర్, ఎస్ రామకృష్ణ వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, మండల అధికారులు ఎంపిడిఓ, ఏఓ, ఏపిఓ, ఏపిఎం, వ్యవసాయ అధికారి, హౌసింగ్ ఏఈ, ఇతర అధికారులు, స్టేట్ డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పింఛను పునరుద్ధరించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** తన పింఛను తగ్గించారని దానిని పునరుద్ధరించాలని సీతానగరం మండలం సుమిత్రాపురం గ్రామానికి చెందిన కర్రి జోగినాయుడు అనే వృద్ధుడు కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలవ డానికి రాగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అతని వద్దకు వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వికలాంగుడు అయిన తనకు అర్హత మేరకు వికలాంగ పింఛను మంజూరు చేయాలని వృద్ధుడు కోరారు. సదరంలో జారీచేసిన అంగవైకల్యం ధృవీకరణ పత్రం ఉన్నందున ఇప్పుడు అందిస్తున్న పింఛనును అర్హత మేరకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.


స్థాపితం -2007 IMC International Marketing Corporation Pvt. Ltd.
W.H.O. GMP CERTIFIED COMPANY
Gold Medal, National Achievement Award Winner & ISO 9001:2015

ఆర్గానిక్ & ఆయుర్వేదిక్ డైలీ ప్రొడక్ట్స్
భారతీయ కంపెనీ - కెమికల్ ఫ్రీ ప్రొడక్ట్స్
2007 నుండి 2022 వరకు 15 సంవత్సరములు సక్సెస్‌ఫుల్ జర్ని
కోటి 20 లక్షలకు పైగా సంతృప్తి చెందిన వినియోగదారులు

మా వద్ద లభించు నిత్యవసర వస్తువులు & ఫుడ్ సప్లిమెంట్స్

1.హోమ్‌కేర్ :- బట్టలు, పాత్రలు, గచ్చులు, అద్దములు, టాయిలెట్స్ మరియు బాత్‌రూమ్ శుభ్రపరుచుకొనేవి, అగరబత్తులు, దూప్‌స్టిక్స్, మొదలగునవి.
2. పర్సనల్ కేర్ :- టూత్ పేస్టులు, డెంటల్ బ్రష్, పౌడర్స్, హెయిర్ ఆయిల్, హెయిర్ కలర్స్, షాంపు & కండిషనర్స్, పర్ఫ్యూమ్స్, డియోడరెంట్, షేవింగ్ మెటీరియల్స్ మొదలగునవి.
3. బ్యూటీ కేర్ :- సబ్బులు, ఫెయిర్‌నెస్ క్రీమ్‌లు, ఫేస్ వాష్‌లు, ఫేస్ స్క్రబ్, సన్‌స్క్రీన్ & మాయిశ్చరైజింగ్ లోషన్స్, ఫేస్ ప్యాక్, యాంటీ ఏజింగ్ క్రీమ్ మొదలగునవి.
4. ఫుడ్ ప్రొడక్ట్స్:- టీ & కాఫీ పోడి, వంట నూనె, సైంధవ లవణం (ఉప్పు), పసుపు, కారం, జీలకర్ర, ధనియాలు, మసాలాలు, సూప్స్, గ్రీన్ టీ మొదలగునవి.
5. హెల్త్ కేర్ :- సాధారణ జలుబు, దగ్గు, తలనొప్పి మొదలుకొని అనేక దీర్ఘకాలిక వాధ్యులగు షుగర్, బి.పి. థైరాయిడ్, గుండె, కిడ్నీ, లివర్, కంటి, చర్మ, శ్వాస, సంతాన సమస్యలు, అజీర్ణం, కీళ్ల నొప్పులు, ఉబకాయం మొదలగు వాటిని సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా నివారించే ఆయుర్వేదిక్ ఉత్పత్తులు.
6. అగ్రికల్చర్ :- ఎటువంటి రసాయినిక ఎరువులు మరియు పురుగుల మందులు వినియోగించకుండా సేంద్రియ పద్ధతిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని ఇచ్చే ఆర్గానిక్ వ్యవసాయం చేసే ఉత్పత్తులు.
7. వెటర్నరీ :- పాడి పశువులు మరియు పెంపుడు జంతువుల సంతాన ఉత్పత్తి, నాడీ వ్యవస్థ, ఉత్సాకతని మెరుగుపరిచే, ఎముకల బలోపేతం మరియు పాల ఉత్పత్తిని పెంచే ఉత్పత్తులు.

ఆయుర్వేదం స్వీకరించండి! ఆరోగ్యంగా జీవించండి!!
స్వదేశీ వస్తువులను వాడుదాం! దేశ సంపదను పెంచుదాం!!

హోం డెలివరీ సదుపాయం కలదు సెల్: 9494403343


# ఏపీ జీఈఏ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి




**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 10న విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఫోర్టో రాష్ట్ర సెక్రటరీ జనరల్ సామల సింహాచలం ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విశిష్ట అతిథులుగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గౌరవ అతిథిగా విజయనగరం జిల్లా కలెక్టర్ ఏ సూర్యకుమారి, ఆత్మీయ అతిథులుగా ఏపీ జిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జి ఆస్కర్ రావు లు పాల్గొంటున్నారని తెలిపారు. వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఈ మహాసభలో చర్చించడంజరుగుతుందన్నారు.కావున ఈ సమావేశానికి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల నుండి అధిక సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని సామల కోరారు.

# పునరావాస కాలనీల సమస్య పరిష్కారం కావాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజి పునరావాస సమస్యలు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. పునరావాస కాలనీలు, ఇతర మౌళిక సదుపాయాలపై సంబంధిత శాఖలతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శుక్ర వారం సమీక్షించారు. పునరావాస కాలనీల్లో పూర్తి స్థాయి మౌళిక సదుపాయాలు కల్పించి వరద ముంపు గ్రామాలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇందుకు తగిన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన స్పష్టం చేశారు. బాసంగి, గిజబ, ఇంటివానివలస తదితర ప్రాంతాల్లో అధిక వర్షాల సమయంలో గ్రామాల్లో సమస్యలు తలెత్తరాదని ఆయన చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామాల్లో పూర్తిగా మౌళిక సదుపాయాలు కల్పించి పాత గ్రామాలలో ఎవరూ లేకుండా చూడాలని ఆయన అన్నారు. పాత గ్రామాలు డీ నోటిపై చేయాలని ఆయన సూచించారు. పునరావాస గ్రామాల్లో పాఠశాల భవనాలు, గృహాల నిర్మాణాలు పెండింగులో ఉంటే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలకు వచ్చే యూనిట్ ఖరీదు ఇతర అంశాలను స్పష్టంగా వివరించి, ప్రజలను చైతన్య పరచాలని ఆయన ఆదేశించారు. ప్రజలు సురక్షితంగా ఉండాలని అందుకు సంబంధిత శాఖలు పనులు వేగవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, సబ్ కలెక్టర్ భావన, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారి ఎం.జేమ్స్, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె. శాంతీశ్వర రావు, ఇపిడిసిఎల్ డిఇ కె. వెంకట రత్నం, రెవిన్యూ, గృహ నిర్మాణ సంస్థ,ఆర్.డబ్ల్యు.ఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


Vedala Organics
Natural & Hygenic
Former Produced Products
వేదాల ఆర్గానిక్స్ వారి ఉత్పత్తులు :
▪ గౌ దంత మంజన్ ▪ బాత్ పౌడర్ ▪ డిష్ వాషర్ ▪ ఫేస్ ప్యాక్ ▪ హెయిర్ ప్యాక్ ▪ హెయిర్ ఆయిల్ ▪ కుంకుడు ▪ ఫ్లోర్ క్లీనర్ ▪ 3 IN ONE శానిటైజర్ ▪ దూప్ స్టిక్స్ ▪ ఆవు నెయ్యి ▪ గౌ దియా
▪ గ్యాస్ రిలీవర్ ▪ అమృతం ▪ గౌ పంచికం ▪ ఆవు పిడకలు ▪ ఉసిరి పొడి ▪ ఆవునెయ్యి ఒత్తులు ▪ ఆర్గానిక్ మ్యానూర్ ▪ మ్యాన్యూర్, ▪ నేచ్యురల్ స్క్రబ్బర్స్ ▪ మందార పొడి ▪ మెంతి పొడి ▪ రైస్
▪ పల్సేస్ ▪ ఆర్గానిక్ పొట్టు మినపప్పు ▪ ఆర్గానిక్ పొట్టు పెసర ▪ ఆర్గానిక్ కందిపప్పు ▪ బెల్లం ▪ వేరు శనగ గుళ్ళు ▪ కూరకారం ▪ ఎండుమిర్చి ▪ బ్రౌన్ రైస్ పిండి ▪ కరివేపాకు కారం ▪ కందిపొడి ▪ బ్రౌన్ రైస్ స్నాక్స్
డోర్ నెం : 23-22-104, శర్వాణి లేబోరేటరి ప్రక్కన, శివాలయం రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ - 11.
Cell: 9493508210, 9491028604


# ఘనంగా వినాయకుడికి మహా రుద్రాభిషేకం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురంలో స్థానిక మెయిన్ రోడ్ వేణుగోపాల్ థియేటర్ ఎదురుగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి మహోత్సవములో భాగంగా కైలాసంలో ఉన్నటువంటి శివ,పార్వతి పరమేశ్వరులు సమిత గణనాథుడు విగ్రహం వద్ద శుక్రవారం మహా రుద్రాభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అలాగే రేపు శనివారం హోమం కార్యక్రమం. అంగరంగ వైభవంగా సాయంత్రం నిమర్జనం కార్యక్రమం చేస్తారని కమిటీ సభ్యులు తెలిపారు.

# అమెరికా లక్ష్యంగా అణ్వాయుధాలను సిద్ధం చేసుకుంటున్న ఉత్తర కొరియా

## అమెరికాకు కిమ్ జోంగ్ఉన్ తీవ్ర హెచ్చరికలు జారీ

**న్యూఢిల్లీ:** ఉత్తర కొరియాను ప్రపంచంలోనే ధూర్త దేశంగా పేర్కొంటూ ఇప్పటికే అమెరికా ఆ దేశంపై అనేక ఆర్థిక సంస్థలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికాకు కిమ్ జోంగ్ఉన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాను తాము లక్ష్యంగా చేసుకునే అణ్వాయుధాలను సిద్ధం చేసుకుంటున్నామని బాంబు పేల్చారు. అణ్వాస్త్రాల ప్రయోగంపై అమెరికాతో గతంలో ఒప్పందాన్ని కుదుర్చుకున్నప్పటికీ ఉత్తర కొరియా దాన్ని లెక్క చేయకుండా తరచూ క్షిపణి పరీక్షలు అణ్వాయుధ పరీక్షలు చేస్తూ బెదరగొడుతోంది. దీంతో అమెరికా మిత్ర దేశాలైన జపాన్ దక్షిణ కొరియాలు కూడా తమ రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి.ఉత్తర కొరియా విచ్చలవిడిగా అణ్వాయుధాలను సిద్ధం చేసుకోవడం ఖండాంతర క్షిపణి పరీక్షలు చేస్తుండటంపై ఆ దేశంతో చర్చించడానికి అమెరికా ఇప్పటికే సన్నద్ధమైంది. ఇందుకు దక్షిణ కొరియాలో అమెరికా రాయబారిగా పని చేసి.. పదవీ విరమణ చేసిన సుంగ్ కిమ్ను రాయబారిగా ఎంపిక చేసింది. ఉత్తర కొరియా ప్రభుత్వ పెద్దలతో రక్షణ రంగ అధికారులతో చర్చించడానికి



సుంగ్ కిమ్ ను ఎంచుకుంది. అయితే ఉత్తర కొరియా చర్చలకు సిద్ధమవుతూ కూడా ఈ అణ్వాయుధాలు క్షిపణి పరీక్షలను విడిచిపెట్టడం లేదు. అమెరికా మిత్ర దేశాలు దక్షిణ కొరియా జపాన్ లక్ష్యంగా చేపడుతున్న ప్రయోగాలు ఆ దేశాల సరిహద్దుల్లో సముద్ర జలాల్లో పడుతున్నాయి.కాగా అణ్వాయుధాల పెంపు క్షిపణి పరీక్షల ప్రయోగాలపై గతంలోనే అమెరికా-ఉత్తర కొరియా మధ్య చర్చలు సాగిన సంగతి తెలిసిందే. దీనిపై 2018లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ చర్చల్లో పాల్గొన్నారు. అయితే ఈ చర్చల్లో ఏకాభిప్రాయం కుదురకపోవడంతో చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. దీంతో అమెరికా.. ఆదేశంపై ఆంక్షలను పెంచింది. తీవ్ర ఆర్థిక ఆంక్షలు కూడా ఇందులో ఉన్నాయి. అయినా సరే కిమ్ జోంగ్ ఉన్ మాత్రం బెదరడం లేదు.పైగా తమ దేశాన్ని కాపాడుకోవడానికి అవసరమయితే అణ్వాయుధాలను ప్రయోగించడానికి వెనుకాడబోమన్నారు. దీనికి అవసరమైన బిల్లును ఉత్తర కొరియా పార్లమెంట్ తాజాగా ఆమోదించడం గమనార్హం. ఏ దేశంతో అయినా యుద్ధం వస్తే అణ్వాయుధాలను ప్రయోగిస్తామంటూ ఈ బిల్లులో పేర్కొన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మాట్లాడిన కిమ్ జోంగ్ ఉన్ అమెరికాతో తమ దేశానికి యుద్ధభయాలు ఉన్నాయన్నారు. తమ దేశాన్ని ఆక్రమించుకోవడానికి అమెరికా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అమెరికాను ఎదుర్కోవడానికే తమ అణ్వాయుధాలు అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థ అంతగా బాగోకపోయినా రక్షణ వ్యయాన్ని విపరీతంగా పెంచేసుకుంటూ తరచూ అణ్వాయుధ పరీక్షలు జరుపుతున్న దేశం... ఉత్తర కొరియా. తమ పొరుగు దేశాలైన దక్షిణ కొరియా జపాన్లను బెదిరిస్తూ ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ఇప్పటికే అనేక మిస్సైళ్లను అణ్వాయుధాలను పరీక్షించారు. ఉత్తర కొరియా ప్రయోగించిన క్షిపణులు పలుమార్లు జపాన్ దక్షిణ కొరియా భూభాగాల్లో సముద్ర జలాల్లో పలుమార్లు పడ్డాయి.

# చిక్కుల్లో వంగలపూడి అనిత

**అమరావతి:** తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు వంగలపూడి అనిత.. కొద్దిరోజులుగా మౌనంగా ఉంటోన్నారు. ఇదివరకు ప్రెస్‌మీట్లను నిర్వహిస్తూ నిత్యం వార్తల్లో కనిపిస్తూ వచ్చిన ఆమె హఠాత్తుగా తెర వెనక్కి వెళ్లారు. హిందూపురం లోక్‌సభ సభ్యుడు గోరంట్ల మాధవ్ వీడియో వ్యవహారంలో వంగలపూడి అనిత- అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంటి మీద కునుకు లేకుండా చేశారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారు.

దీని తరువాత ఆమె హఠాత్తుగా తెరవెనక్కి వెళ్లినట్టే కనిపిస్తోంది. ఇదివరకట్లా తరచూ ప్రెస్ మీట్లను నిర్వహించట్లేదు. తన అధికారిక మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌పై కామెంట్స్ పోస్ట్ చేస్తోన్నారు. ఈ పరిణామాల మధ్య వంగలపూడి అనిత- ఇప్పుడు కొత్త ఇబ్బందులను ఎదుర్కొంటోన్నారు. భూ వివాదంలో చిక్కుకున్నారు. ఈ విషయంలో ఆమె బ్యాంకు నోటీసులను కూడా అందుకున్నారు. బ్యాంకు



బకాయిలను చెల్లించే విషయంలో నోటీసులను ఎదుర్కొంటోన్నారు.

**కర్ణాటక బ్యాంక్ నోటీసులు..** తమకు బకాయి పడ్డ 82,71,584 రూపాయలను చెల్లించాలంటూ కర్ణాటక బ్యాంక్ తాజాగా వంగలపూడి అనితకు నోటీసులను జారీ చేసింది. వంగలపూడి అనితతో పాటు అనిత గుట్టవెల్లికీ నోటీసులు అందాయి. వడ్డీతో కలుపుకొని ఈ మొత్తాన్ని నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించాలంటూ హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కర్ణాటక బ్యాంక్ అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ ఈ నోటీసులను పంపించింది.

**నక్కపల్లిలో..** రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని రూల్ 9, సెక్షన్ 13 (12) కింద వంగలపూడి అనితకు నోటీసులను జారీ చేసినట్లు కర్ణాటక బ్యాంక్ తెలిపింది. విశాఖపట్నం జిల్లా నక్కపల్లి మండలం పరిధిలోని క్రిష్ గోకులం లేఅవుట్‌లో ప్లాట్ నంబర్ 21లో 300 గజాలు, ప్లాట్ నంబర్ 20లో 267ల్లో బిల్డింగులు ఉన్నాయి. ఈ రెండు చోట్ల ఉన్న బిల్డింగులు వంగలపూడి అనిత పేరు మీదే రిజిస్టర్ అయ్యాయి.

**60 రోజుల్లోగా..** ఈ రెండు చోట్ల ఉన్న స్థిరాస్తులు ఈ నెల 1వ తేదీ నుంచి విశాఖపట్నంలోని కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ శాంతిపురం బ్రాంచ్ పరిధిలోకి వచ్చాయి. ఇతరులు ఈ స్థిరాస్తులతో ఎలాంటి డీలింగ్ కూడా నిర్వహించకూడదని కర్ణాటక బ్యాంక్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ నెల 9వ తేదీన పబ్లిక్ నోటీస్‌ను జారీ చేసింది. నక్కపల్లి మండలం క్రిష్ గోకులం లే అవుట్‌లోని ప్లాట్ నంబర్లు 22, 21ల్లో గల స్థిరాస్తులు తమకు చెందుతాయని వివరించింది.

# కొండవాలు ప్రాంతంలో చీకటి మయం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు ఈశ్వరాదేవి నగర్, సాలిపేట, బాలమురళి నగర్, పెదగదిలి కొండవాలు ప్రాంతం లో వీధి దీపాలు వెలగటం లేదని అనేక సందర్భాలలో సచివాలయాలకు కంప్లైంట్ ఇచ్చిన ఫలితం లేదని స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు స్థానికులు ఫిర్యాదు చేశారు . ఈ మేరకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి పలు కొండ ప్రాంతాలను పరిశీలించారు. కారు చీకట్లలో ఉన్న విషయాన్నీ గమనించారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానికులతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జగన్ ప్రభుత్వం లో చీకటి బతుకులు బ్రతుకుతున్నామని రానున్న రోజుల్లో జగన్ కు గట్టిగ బుద్ధి చెప్తామని టిడిపి నాయకులు నినాదాలు చేసారు. జీవీఎంసీ సంభంధిత అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి తక్షణమే స్ట్రీట్ లైట్స్ సమస్య పరిష్కారం చేయాలనీ ఆదేశాలు జరిచేసారు. ఈ కార్యక్రంలో 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు , 9 వార్డు ఇన్చార్జ్ బుడు మూరి గోవింద్, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు, పార్లమెంట్ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డు కార్యదర్శి పోతిన భరత్, ఒమ్మి రాజు ఐటీడీపి అధ్యక్షులు బాదరు బాలరాజు,నమ్మి గణేష్, ముగడ రాజారావు, గొలుసురమణ, చిట్టయ్య, జగదీష్, ఆనంద్, యాదదా గణేష్, సంపంగి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 2024లో బీజేపీ ఓడిపోతుంది

2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలు, త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికలపై సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో బీజేపీ ఓడిపోతుందని చెప్పిన ఏచూరి.. మునుగోడు ఎన్నికల్లోనూ బీజేపీకి ఓటమి తప్పదని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించే పార్టీ టీఆర్ఎస్సేనన్న ఏచూరి... ఈ కారణంగానే తాము టీఆర్ఎస్‌కు



మద్దతు ఇచ్చినట్లు తెలిపారు.

హర్యానా మాజీ సీఎం ఓం ప్రకాశ్ చౌతాలా శుక్రవారం ఢిల్లీలో సీతారాం ఏచూరితో భేటీ అయ్యారు. త్వరలో హర్యానాలో జరగనున్న సమ్మాన్ దివాస్‌కు రావాలంటూ ఆయన ఏచూరిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ రాజకీయాలపై చర్చించారు. అనంతరం

మీడియాతో మాట్లాడిన సందర్భంగా 2024 ఎన్నికలపై ఏచూరి పలు వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా విపక్షాలన్నీ ఏకమవుతున్నాయన్న ఏచూరి.. అదో మంచి పరిణామం అని వ్యాఖ్యానించారు.

# ప్రపంచమంతా మనవైపే చూస్తోంది : వెంకయ్యనాయుడు

మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఉప రాష్ట్రపతి పదవి నుంచి విరమించుకున్న తర్వాత రాజకీయాల్లోకి అడుగు పెట్టేది లేదని ప్రకటించిన వెంకయ్య ఇప్పుడు తన అభిమానుల కోసం జిల్లాల్లో పర్యటిస్తూ తన పాత మిత్రులను కలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారు కూడా ఆయనకు సన్మాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ముందుగా ఆయన రాజమండ్రిలో జరిగిన సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

కన్నతల్లి లాంటి పార్టీకి దూరమవడం బాధించింది రాజకీయాల నుంచి దూరమవ్వాల్సి రావడం తనను తీవ్రంగా బాధించిందని, చిన్నప్పుడే కన్నతల్లికి దూరమైన తనను కన్నతల్లి లాంటి పార్టీ ఉన్నతస్థానానికి తీసుకువెళ్లిందని రాజమండ్రిలో జరిగిన సమావేశంలో వెంకయ్య వ్యాఖ్యానించారు. తాజాగా ఆయనకు గుంటూరులో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, కామినేని శ్రీనివాస్, డొక్కా మాణిక్యవరప్రసాద్, ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

చట్టసభల స్థాయిని తగ్గించొద్దు ప్రజల మధ్య ఉండి పనిచేయడమంటే తనకు ఎంతో ఇష్టమని, ఉప రాష్ట్రపతిగా ఉన్న



సమయంలోనే ఆంక్షలన్నీ పక్కనపెట్టి దేశం మొత్తం పర్యటించానని గుంటూరు సమావేశంలో వెంకయ్య అన్నారు. పత్రికలు, వైద్యం, విద్య తదితర విభాగాలన్నీ ఒక మిషన్ కోసం నడిచేవని, ఇప్పుడు మాత్రం కమీషన్ కోసం నడుస్తున్నాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చట్టసభల్లో ఉండేవారు తమ భాషను హుందాగా ఉ ప యో గిం చా ల ని , దుర్భాషలాడటంకానీ, ఇతరత్రా పదాలు కానీ వాడొద్దని సూచించారు. తీవ్ర పదజాలం ఉపయోగిస్తూ చట్టసభల స్థాయిని తగ్గించడం మంచిది కాదని హితవు పలికారు. దేశంలో ఏం జరుగుతోంది అనే విషయమై ప్రపంచమంతా మనవైపే చూస్తోందనే విషయాన్ని గుర్తెరిగి మరింత బాధ్యతగా ఉండాలన్నారు.

పోరాట యోధులకు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని గాంధీజీ ముందుకు నడిపించినా చాలామంది పోరాట యోధులకు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదని వెంకయ్య అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి కర్తవ్యపథ్‌ను ప్రారంభించడంతోపాటు నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారనే విషయాన్ని గుర్తుచేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మిగతావారి పాత్ర కూడా తక్కువేం కాదన్నారు. మాతృభాషను మృతభాషగా చేయవద్దని, మొదటి ప్రాధాన్యం మాతృభాషకే ఇవ్వాలని, పరిపాలన కూడా తెలుగులోనే ఉండాలన్నారు. మాతృభాషలో చదివినవారు ఉన్నతస్థాయికి ఎదుగుతున్నారని, ఇంగ్లిషు, హిందీతోపాటు ఇతర భాషలు కూడా నేర్చుకోవాలని సూచించారు.

సభలు, సమావేశాలపై గుసగుసలు జనంతో కలిసి ఉండాలనే తపన వెంకయ్య నాయుడికి తీరినట్లు లేదని, ఉప రాష్ట్రపతి పదవి నుంచి విరమించిన తర్వాత కూడా సభలు, సమావేశాలు జరుగుతుండటంపై ఆ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. క్రియాశీల రాజకీయాలను నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన తర్వాత మళ్లీ ఇవేంటని చర్చించుకుంటున్నారు. విజయవాడలో జరిగే సమావేశంలో కూడా ఆయన పాల్గొనబోతున్నారు. వెంకయ్యనాయుడికి రాష్ట్ర పతి పదవి దక్కుతుందని తెలుగువారు భావించినా ఆయన ఉప రాష్ట్రపతి పదవితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆయనకు ఇష్టం లేకపోయినా ఆ పదవిని పార్టీకోసం చేపట్టిన సంగతి తెలిసిందే.

# బ్రిటన్ రాణి మరణంతో భారత్ లోనూ విషాదం

బ్రిటన్ ను సుదీర్ఘకాలం పాలించిన రాణి ఎలిజబెత్ మరణంతో బ్రిటన్ సహా పలు యూరప్ , ఆసియా దేశాల్లోనూ విషాద ఛాయలు నెలకొన్నాయి. అన్ని దేశాలతో సత్సంబంధాలు కొనసాగించిన ఎలిజబెత్ మృతికి సంతాపంగా బ్రిటన్ లో వారం రోజుల పాటు జాతీయ సంతాప దినాలుగా ప్రకటించారు. ఇదే కోవలో పలు కామన్వెల్త్ దేశాలు కూడా జాతీయ సంతాప దినాల్ని పాటిస్తున్నాయి. దీంతో భారత్ కూడా ఎల్లుండి జాతీయ సంతాప దినంగా ప్రకటించింది.

బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్ II మరణించిన నేపథ్యంలో సెప్టెంబర్ 11న భారతదేశం అంతటా ఒకరోజు సంతాప దినాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం



నిర్ణయించినట్లు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

ఇప్పటికే భారత ప్రధాని నరేంద్రమోడీ, సోనియా, రాహుల్ తో పాటు పలువురు ప్రముఖులు రాణి మృతికి సంతాప సందేశాలు పంపారు. భారత్ తో ఆమెకున్న అనుబంధాన్ని కూడా గుర్తుచేసుకుంటున్నారు. గతంలో మూడుసార్లు భారత్ పర్యటించినప్పుడు ఆమె మన ఆతిధ్యాన్ని చూసి ఎంతో ముగ్దులయ్యారు. మరోవైపు రాణి మృతితో బ్రిటన్ వ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజలు భారీ ఎత్తున ఆమె మృతదేహం ఉన్న బల్మోరల్ క్యాజిల్ కు వచ్చి నివాళులు అర్పిస్తున్నారు. మరోవైపు బ్రిటన్ రాజకుటుంబం అంతా క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియల తర్వాత ఏడవ రోజు వరకూ సంతాప కాలాన్ని పాటిస్తారు. రాజ నివాసాల వద్ద జెండాలు సగం మాస్ట్ లో ఉంటాయి.రాణి అంత్యక్రియల తర్వాత ఏడు రోజుల వరకు రాజ కుటుంబ సంతాప దినాలను పాటించాలని ప్రిన్స్ ఛార్లెస్ కోరిక అని బకింగ్ హామ్ ప్యాలెస్ ఓ ప్రకటనలో తెలిపింది.

# సంపూర్ణ పోషకాహారం అందజేయాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పోషకాహారం అవసరం ఎంతైనా ఉందని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి అన్నారు. పోషణ మహా పోషకాహార మాసోత్సవాలలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్య శాఖ సంయుక్తంగా తల్లులుకు, కిశోర బాలికలకు పోషణ ఆరోగ్యం పైన అవగాహనా కార్యక్రమాన్ని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ అధికారి మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండగలమని చెప్పారు. పోషకాహారం లోపం వలన నీరసం, రక్త హీనత, ఇతర సమస్యలు వేదిస్తాయని చెప్పారు. ప్రతి కుటుంబం అవగాహన కలిగి ఉండాలని ఆమె పేర్కొన్నారు. స్థానికంగా లభించే కూరగాయలు, అపరాలు, పండ్లు పోషకాహారాన్ని అందించడంలో మేటిగా పనిచేస్తుందని ఆమె వివరించారు. రాగులు, కొర్రలు, సామలు, అండు కొర్రలు, గంటెలు వంటి చిరు ధాన్యాలు, అలసందులు, బొప్పాయి, జామ వంటి సాధారణంగా లభించే పంటలలో ఎన్నో పోషకాలు దాగివున్నాయన్నారు. బాలికలు ఆహారం తీసుకోవడంలో శ్రద్ధ వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆకు కూరలు, పాలు, గ్రుడ్లు తీసుకోవడం సంపూర్ణ పోషకాహారం లభిస్తుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు, సూపర్ వైజర్లు, మండల విద్యా శాఖ అధికారి, సమగ్ర శిక్షా అభియాన్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పేదవానికి సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకే



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** భామిని మండలం నేరడి(బి)గ్రామ సచివాలయం పరిధిలో లోహరిజోల గురండి గ్రామాలలో జరిగిన " గడప గడపకు - మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి" పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి వై. యఎస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , ప్రభుత్వం ఈమూడెళ్ళ పరిపాలనా కాలంలో చేసిన సహాయాన్ని తెలియ చేస్తూ కరపత్రాలు అందజేశారు. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి వివరాలు తెలుసుకుని వాటిని నమోదు చేయించి వారికి రానున్న కాలంలో అర్హత మేరకు ఆయా పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవలసినదిగా అధికారులకు ఆదేశించారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటికే చేరవేస్తూ అవినీతి రహిత ప్రజారంజక పాలనను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వం మని తెలిపారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ, రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భామిని మండల ఎంపిపి,వైస్ ఎంపిపి లు, ఎంపీటీసీ,జెడ్పీటీసీ సభ్యులు, కార్యకర్తలు,సర్పంచులు , ప్రజలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజిన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజన సమస్యలు పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు . స్పందన వినతుల గడప గడపకు మన ఫిర్యాదుదారులకు సమాధానం పంపించాలన్నారు . పరిష్కారంలో నాణ్యత ముఖ్యమని అన్నారు . జాయింట్ కలెక్టర్ జె . శివ శ్రీనివాసు , ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ , డి ఆర్ ఓ బి . దయానిధితో కలిసి ఐటిడిఏ సమావేశ మందిరంలో శుక్రవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఏజెన్సీలోని వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 105 ఫిర్యాదులను స్వీకరించారు . ఈసందర్భంగా అధికారులతో మాట్లాడుతూ అర్జీకేతర సమస్యలను జాప్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు . ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు సూచించిన పనులు నెరవేర్చడానికి అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు . పంచాయతీ రాజ్ , గిరిజన సంక్షేమ శాఖ , గ్రామీణ నీటి సరఫరా విభాగం , ఎపి ట్రాన్స్ కో ఇంజనీరింగ్ అధికారులు చొరవ తీసుకుని పనులు పూర్తి చేయాలని చెప్పారు . ప్రతీ సచివాలయానికి రాష్ట్ర ప్రభుత్వం . రూ .20 లక్షల నిధులు మంజూరు చేస్తుందన్నారు . సచివాలయం పరిధిలో వెబ్సైట్లో గుర్తించిన పనులకు లైన్ ఎస్టిమేట్స్ సిద్ధం చేసి సంబంధిత పొందుపరచాలన్నారు .46 ఫిర్యాదులు అటవీ హక్కు పత్రాలు , రహదారులు , తాగునీటి సమస్యలు , సామాజిక పింఛన్లు మంజూరు , ఉపాధి అవకాశాల కోసం ఎక్కువగా ఫిర్యాదులు అందాయి . పట్టా నెం .9 లో ఉన్న తన 11 ఎకరాల 65 సెంట్ల భూమిని తన కుమారుల పేరు మీదకు మార్చాలని జి.మాడుగుల మండలం పెదలోచిన గ్రామస్తుడు బోయ కోటిలింగం వినతిపత్రం సమర్పించారు .

పెదబయలు మండల గిన్నెలు కోట పంచాయతీ గబ్బ రామామిడీ గ్రామస్తులు 16 కుటుంబాలకు చెందిన గిరిజన రైతులు సాగు చేస్తున్న భూములకు అటవీ హక్కుపత్రాలు మంజూరు చేయాలని కె.త్రినాద్ , కె . చిన్నారావు , పి . లక్ష్మణ తదితరులు దరఖాస్తులను అందజేసారు . 46 చింతపల్లి మండలం తాజంగి పంచాయతీ వంతమామిడికి చెందిన బొబ్బిలి బాలమ్మ వితంతు పింఛను మంజూరు చేయాలని కోరారు. జి.కె.వీధి మండలం ఇందిరా నగర్ కు రోడ్డు నిర్మాణా నికి శంకుస్థాపన చేసి పనులు చేపట్టలేదని గ్రామస్తులు గెమ్మిలి రమేష్, జి.మల్లేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. మత్స్యరాజు, చింతపల్లి మండలం ఎర్రబొమ్మలల పంచాయతీ కొడ వంచుల , ఎర్రబంద గ్రామస్తులు బి.˝త్యనారాయణ, పి.మోహనరావు తదితరులు కొండ పంచుల నుండి చిన్న బరడ గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని కోరారు . చింతపల్లి మండల కేంద్రంలోని ముత్యాలమ్మ వారి శతకంపట్టు , రామాలయం సకల దేవతల గుడి వద్ద , సాయినగర్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం కల్పించాలని చింతపల్లి ఎంపిటిసి డి . ధారలమ్మ వినతి పత్రం సమర్పించారు . పాడేరు మండలం సలుగు పంచాయతీ బూరుగు చెట్టు గ్రామంలో నిర్మిస్తున్న జియో టవర్ స్థలాన్ని వేరే ప్రాంతానికి మార్చి టవరు నిర్మించాలని గ్రామస్తులు జి . సత్యారావు , పి.రంగారావు తదితరులు ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కొండల రావు , ఈ ఈ డివి ఆర్ ఎం రాజు , పంచాయతీ రాజు ఇ ఇ కొండయ్యపడాల్ , పి ఐ యు ఇ ఇ కె . లావణ్య కుమార్ , రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు , డి ఎల్.పి ఓ పి.ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లోని ఎన్.ఎం.ఆర్ పనుల వేతనాలు 4.3 శాతం పెంపుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో నిర్వహించు ఎన్.ఎం.ఆర్ పనులకు వేతనాలను 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 4.3 శాతం పెంపుదలకు ఆమోదం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో ఈ సందర్భంగా ఎన్.ఎం.ఆర్ జిల్లా స్థాయి కమిటీ తో సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి విజయలక్ష్మి, ఎస్.ఈ అర్ & బీ, ఎస్.ఈ ఇరిగేషన్, ఎస్.ఈ ఈ.పీ.డీ.సీ.ఎల్ , అటవీ శాఖ అధికారి, మలేరియా అధికారి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 7అప్ ప్రచారాన్ని భారతీ ఎయిర్‌టెల్‌తో ఇటీవల పెప్సికో ఇండియాతో చేసుకున్న భాగస్వామ్యానికి ప్రతీకగా ప్రారంభించింది

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** తమ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ఆఫర్లను అందించడం ద్వారా పండుగ సీజన్లోకి ప్రవేశిస్తూ 7అప్ ఇప్పుడు పూర్తి సరికొత్త ప్రచారాన్ని భారతీ ఎయిర్‌టెల్‌తో ఇటీవల పెప్సికో ఇండియా తో చేసుకున్న భాగస్వామ్యానికి ప్రతీకగా ప్రారంభించింది. ఈ ఆఫర్తో, వినియోగదారులకు ఇప్పుడు ఎయిర్టెల్ థ్యాంక్స్ యాప్పై రాయితీ పొందే అవకాశం లభించడంతో పాటుగా 10 రూపాయల నుంచి 20 రూపాయల విలువ కలిగిన ప్రీ పెయిడ్ రీచార్జ్ కూపన్ను ప్రతి 7 అప్ పెట్ బాటిల్పై పొందే అవకాశం లభిస్తుంది. ఈ వినోదాత్మక నూతన టీవీసీ లో చమత్కారమైన, ఉంగరాల జుట్టు కలిగిన మస్కట్ ఫిడో డిడో ఈ తాజా ఆఫరింగ్ గురించి వెల్లడిస్తాడు.

ఈ టీవీసీలోని తొలి సీన్ ఓ అబ్బాయి ఓ రెస్టారెంట్లో నిశ్చలంగా కూర్చుని ఉంటాడు, అతని ఫోన్ కు ఫిడో డిడో కవర్ ఉంటుంది. అతను ఎయిర్టెల్ థ్యాంక్స్ యాప్పై రీచార్జ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటే, ఫిడో ఈ కవర్ నుంచి బయటకు రావడంతో పాటుగా లాక్స్ బటన్ నొక్కుతాడు. ఈ అబ్బాయి ఒక్క క్షణం అవాక్కవుతాడు. అప్పుడే అటుగా వస్తోన్న వెయిటర్ వద్ద రిఫ్రెషింగ్ 7 అప్ బాటిల్ను చూడమని ఫిడో చూపుతున్నట్లు తెలుసుకుంటాడు. ఈ ప్యాకేజింగ్ను దగ్గరగా చూసిన తరువాత ఆ అబ్బాయి

ఉత్సాహపూరితమైన నూతన ఆఫర్ దీనిలో ఉందని, ఎయిర్టెల్ రీచార్జ్ పై రాయితీ పొందవచ్చని కనుగొంటాడు. అందువల్ల, 7 అప్ సౌలభ్యంతో పాటుగా రిఫ్రెష్మెంట్ను ఎలా ప్రారంభిస్తుంది. అది వినియోగదారులకు మరింత ప్రయోజనకరంగా ఎలా ఉంటుందనే అంశంపై దృష్టి సారిస్తుంది.

## ముంచింగిపుట్ మండలకేంద్రంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులెక్కడో

**ముంచింగిపుట్, (విశాఖ సమాచారమ్):** ముంచింగిపుట్ మండలకేంద్రంలో గత కొంతకాలం నుండి ఇంజనీరింగ్ శాఖాధికారులు, సిబ్బంది జాడ కానరావటంలేదని కొన్ని పంచాయతీలలో ఉన్న ప్రజలు అంటున్నారు. ఈ మండలకేంద్రంలో సుమారు నాలుగు మాసాల నుండి విపరీతమైన వర్షాలుకురవటంవల్ల రోడ్లు పాడైపోయాయి. ఏ రోడ్డు చూసినా గతుకులుమయంగా మారింది. ప్రతీ సంవత్సరం వర్షాకాలం రాకముందే రోడ్లను బాగుచేయడం జరుగుతుందని ఇంజనీరింగ్‌శాఖాధికారులు,సిబ్బంది పంచాయతీ సమావేశాల్లో అంటున్నారు. ముంచింగిపుట్ మండలం, బరడ, బూసుపుట్, బుంగాపుట్,బాబుసాల, లక్ష్మీపురం తదితర పంచాయతీల్లో సుమారు 2 వందలలకుపైగా గ్రామాల్లో రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. కనీసం మనుషులు నడవడానికికాని, వాహనాలుకాని వెళ్ళడానికి వీలులేని పరిస్థితికి చేరుకున్నాయి. ఈ దుస్థితివలన వైద్యరంగాని సంబంధించిన డాక్టర్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది మారుమూల గ్రామాలకు వెళ్లలేకపోతున్నారు.వ్యాధిగ్రస్థులుకూడా హాస్పటల్‌కు వెళ్ళలేకపోతున్నారు.ఇప్పటికైనా ప్రాజెక్ట్‌అధికారిఅయిన అల్లూరి సీతారామరాజు రోడ్ల పరిస్థితిని గుర్తించి, సబ్‌కలెక్టర్, ఇంజనీరింగ్‌శాఖాధికారులకు రోడ్లమరామత్తులకు తగుఆదేశాలను జారీ చెయ్యమని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఎడబ్ల్యుఎస్ తో సిటిజన్ సర్వీస్ కార్యకలాపాలను వేగవంతం చేస్తుంది మరియు పరివర్తనచెందుతుంది

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇంక్., ఒక Amazon.com కంపెనీ, తన 40 మిలియన్ల నివాసితులకు పౌర సేవల డెలివరీ యొక్క వేగం, స్థాయి, నాణ్యత మరియు సామర్థ్యాన్ని మార్చడానికి తన క్లౌడ్ అడాప్షన్ ఫ్రేమ్వర్క్ను ముందుకు తీసుకెళ్లడానికి తెలంగాణ (తెలంగాణ) ప్రభుత్వం అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యుఎస్) తో కలిసి పనిచేస్తోందని ప్రకటించింది. . రాష్ట్ర ప్రభుత్వం తన ఇ గవర్నెన్స్ ప్రణాళికలను వేగవంతం చేయడానికి, దాని 33 విభాగాలు మరియు 289 సంస్థల ద్వారా వేగవంతమైన మరియు మరింత విశ్వసనీయమైన పౌర సేవలను అందించడానికి క్లౌడ్కు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) పనిభారాలను మైగ్రేట్ చేస్తోంది, అదే సమయంలో అధిక-కార్యాచరణ సామర్థ్యాన్ని మరియు తగ్గిన ఐటి ఖర్చులను సాధిస్తుంది. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ (ఆరోగ్యశ్రీ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి), తెలంగాణ స్టేట్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ (ఐటిఇ అండ్ సి) కార్యాలయాల నుండి ఎడబ్ల్యుఎస్కు పనిభారాన్ని తరలించిన మొదటి రాష్ట్ర సంస్థలు. ఎడబ్ల్యుఎస్ యొక్క లోతు మరియు వెడల్పును ఉపయోగించి, కంప్యూటింగ్, స్టోరేజీ, మేనేజ్ మెంట్ మరియు గవర్నెన్స్ సామర్థ్యాలతో సహా, ఆసుపత్రి సంరక్షణ మరియు ఆస్తి పన్ను చెల్లింపులు వంటి పౌర సేవల డెలివరీని పెంపొందించే ప్రక్రియలను మార్చడానికి తెలంగాణ తన సివిల్ సర్వెంట్ లకు అధికారం ఇస్తుంది- ఇవన్నీ కూడా కంప్యూటింగ్ ఖర్చులను 33% తగ్గించాయి.

డిజిటల్ సేవలకు పెరుగుతున్న డిమాండ్ తెలంగాణ నిర్వహించే పబ్లిక్ సర్వీస్ ఆపరేషనల్ డేటా పరిమాణాన్ని పెంచింది. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య బీమా అమలును సులభతరం చేసే రాష్ట్ర సంస్థ, ఐటిఇ అండ్ సి, సమర్థవంతమైన మరియు సమర్థవంతమైన పాలన, సుస్థిర ఆర్థిక అభివృద్ధి మరియు సమ్మిళిత సామాజిక అభివృద్ధిని సాధించడానికి ఐటిని ఉపయోగించే విభాగం, మరియు జిహెచ్ఎంసి వారి అపరణ డేటా సెంటర్లను అధిగమించింది. ఉదాహరణకు, ఆరోగ్యశ్రీ పథకం, తెలంగాణలో దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న సుమారు 29 మిలియన్ల మందికి సేవలందిస్తున్న ఉచిత ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం, గత దశాబ్ద కాలంగా సంవత్సరానికి నాలుగు రెట్లు పెరిగిన వినియోగ వృద్ధిని చవిచూసింది.

# బాల్య వివాహాలు అమానుషం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** బాల్య వివాహాలు అమానుషమని, బాల్యవివాహాలను మహిళలు ఆడపిల్లలు వ్యతిరేకించాలని, అలాగే బాలికల బుతుస్రావం విషయంలో ఉన్న పలు మూఢ నమ్మకాలు వదిలి పెట్టాలని పడాల ట్రస్ట్ ప్రతినిధి రాజ్య లక్ష్మి పిలుపునిచ్చారు.

శుక్రవారం పాడేరు మండలం గుత్తుల పాడు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో జిల్లా యంత్రాంగం సహకారంతో పడాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో రాజ్య లక్ష్మి మరియు ట్రస్ట్ ఇతర సభ్యులు మాట్లాడుతూ యుక్తవయసు రాని ఆడపిల్లలలో మానసిక పరిపక్వత ఉండదని, పిల్లల్ని కనడానికి వారి శరీరం సహకరించదని, తద్వారా అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున బాల్య వివాహాలకు అందరూ దూరంగా ఉండాలని సూచించారు. ఈనెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు కేర్ ఇండియా సంస్థ ఆర్థిక సహకారంతో, జిల్లా యంత్రాంగం సహకారంతో పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు బాలిక ఆశ్రమ పాఠశాలల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు రుతుసమయంలో పరిశుభ్రత, పునరుత్పత్తి ఆరోగ్యం, బాలికలపై లైంగిక వేధింపులు మొదలైన అంశాలపై ఆయా పాఠశాలల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం ట్రస్టు ప్రతినిధులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను కలిసి జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తున్నందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలలో ట్రస్ట్ రిసోర్స్ పర్సన్స్ పద్మావతి, వంశీ కృష్ణ, సూర్య ప్రసాద్ మరియు ఆయా పాఠశాల ప్రిన్సిపల్స్ , కేర్ ఇండియా ప్రతినిధి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# తాళపత్రాల డిజిటలీకరణ పనుల పురోగతి పరిశీలన




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తాళపత్రాల డిజిటలీకరణ పనుల పురోగతిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పరిశీలించారు. రూసా పథకంలో భాగంగా ప్రాచీన తాళపత్రాలను డిజిటలైజేషన్ చేసి భద్రపరచాలని నిర్ణయించారు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న పనుల ప్రగతిని ఆయన సమీక్షించారు. తొలిదశ పనులు సంతృప్తికరంగా, విజయవంతంగా నిర్వహించడం పట్ల అధికారులను అభినందించారు. త్వరలో రెండవ దశ పనులను ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ చేసిన తాళపత్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచే అంశం, విధివిధానాలపై చర్చించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ, లైబ్రేరియన్ పి.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, వై.రాజేంద్ర ప్రసాద్, డీన్‌లు ఆచార్య కె.వెంకట రావు, కె.బసవయ్య, పాలక మండలి సభ్యులు ఆచార్య కృష్ణమంజరి పవార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ చేసిన తాళపత్రాలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను గ్రంథాలయాధికారికి అందజేశారు.

# చిల్లపేటలో భారీ అన్నసమరాధన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవం సందర్భంగా శుక్రవారం భీమిలి జోన్ జీవీఎంసీ చిల్లపేట గ్రామంలో ఎస్. ఎస్. ఏం. ఎల్. సి. యూత్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. 3000 మంది భక్తులు గణనాథుడి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిల్లపేట గ్రామ పెద్దలు, యువత మహిళలు భాగ్యస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డైట్ కళాశాలలో ఘనంగా ముగిసిన వినాయక నవరాత్రి మహోత్సవాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కాలేజ్(డైట్)లో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రుల ఉత్సవాల ముగింపు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు డ్కెట్ కళాశాల చ్కెర్మన్ దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు, మాజీ మత్రి దాడి వీరభద్రరావు సతీమణి పద్మావతి ఇక్కడ వినాయక మండపంలో గణేశునికి ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డైట్ కాలేజీ విద్యార్థులకు సుమారు 2000 మందికి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ నర్సింహం, వైస్ ప్రిన్సిపల్ వైకుంఠం, డీన్ అడ్మిన్ కె.ఈశ్వరరావు, అన్ని విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ఉద్యమానికి పబ్లిక్ సెక్టార్ కో.ఆర్డి నేషన్ కమిటీ మద్దతు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, సెప్టెంబర్ 9న విశాఖ లోని కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ భారీ పరిశ్రమల్లో నిరసన తెలపాలని విశాఖ ఉక్కు పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ప్రభుత్వ రంగాన్ని అమ్మకుండా అడ్డుకోవడంలో విశాఖ స్టీల్ పోరాటం అగ్రభాగన వుంది. వివిధ రూపాల్లో గత 20 మాసాల నుంచి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ధీటుగా ఎదుర్కొంటున్నది. ప్రకటనలే తప్ప కేంద్ర ప్రభుత్వాన్ని ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా అడ్డుకుంటున్నది.

దేశాభివృద్ధికి, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి మూల స్థంభాలుగా తోడ్పడి స్వయం సమృద్ధిని సాధించిన ఈ భారీ పరిశ్రమలను ఎందుకు అమ్ముతారు? ప్రైవేటు పరిశ్రమలన్నీ తమ లాభాలకే పరిశ్రమలను ఉపయోగించుకున్నాయి.

మూడు లక్షల కోట్ల పైన విలువైన విశాఖ స్టీల్‌ను దక్షిణ కొరియాకు చెందిన పోస్కోకు కట్టబెట్టడానికి సిద్ధపడింది. పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు, ఆఫీసర్లు ఒక్కటై నేటి వరకు ఒక్క శాతం వాటాను కూడా అమ్మకుండా అడ్డుకోగలిగారు.

2022 సెప్టెంబర్ 9వ తేదీన విశాఖపట్నం లోని అన్ని కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలైన రైల్వే, రక్షణ రంగం, ఇన్సూరెన్స్‌తో సహా ఒకేసారి నిరసన తెలపాలని కార్మిక సంఘాలన్నీ నిర్ణయించాయి.

ఈ కార్యక్రమం లో భాగంగా వైజాగ్ ఎల్ఐసీ బిల్డింగ్ కార్యాలయం దగ్గర భోజనవిరామ సమయం లో నినాదాలు ఇచ్చారులి. లిఈ కార్యక్రమానికి కామ్రెడ్ Ch. Narasinga Rao, CITU AP State President ముఖ్య వక్తగా హాజరయ్యారు.

ఇన్సూరెన్స్ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మూడు కొత్త రెడ్‌మి స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేసిన షియోమీ ఇండియా

**ఇండియా, (విశాఖ సమాచారమ్):** భారతదేశం యొక్క నంబర్ 1 స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన షియోమి ఇండియా, 5G ఆల్-రౌండర్‌ రెడ్‌మి 11 ప్రైమ్ 5 జి మరియు 'ప్రైమ్ టైమ్ ఆల్-రౌండర్‌ రెడ్‌మి 11 ప్రైమ్ ప్రకటనతో ప్రైమ్ సిరీస్ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. భారతదేశం యొక్క అత్యంత ప్రజాదరణ పొందిన రెడ్‌మి ప్రైమ్ సిరీస్‌కు విప్లవాత్మకమైన 5%+%-ఎనేబుల్డ్ ఫీచర్‌ను పొందుపరచడానికి సిద్ధంగా ఉంది, రెడ్‌మి 11 ప్రైమ్ 5%+% వేగవంతమైన కనెక్టివిటీ మరియు వేగాన్ని అందిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో అదనపు హంగులని జోడిస్తూ, రెడ్‌మి A1 లాంచ్‌తో కొత్త స్మార్ట్‌ఫోన్ సిరీస్‌ను కూడా షియోమి ఇండియా విడుదల చేసింది.ఫీచర్ ఫోన్‌ల నుండి స్మార్ట్‌ఫోన్‌లకు మారడానికి సిద్ధంగా ఉన్న ప్రేక్షకుల కోసం తయారు చేయబడిన రెడ్‌మి A1, వేగవంతమైన ఇంటర్నెట్, స్వచ్ఛమైన సాఫ్ట్‌వేర్ అనుభవం మరియు నాన్‌స్టాప్ వినోదాన్ని అందిస్తుంది, తద్వారా రోజువారీ విధులను మరింత తెలివిగా, మరింత సమర్థవంతంగా, మరింత సౌకర్యవంతం చేస్తుంది.

రెడ్‌మి 11 ప్రైమ్ అత్యుత్తమ హై-స్పీడ్ 5G కనెక్టివిటీని వినూత్నంగా సరికొత్త ధరకే అందిస్తుంది. అంతే కాకుండా, ఇది EVOL డిజైన్ భాషలో భాగంగా భవిష్యత్తులో-సిద్ధంగా ఉన్న కనెక్టివిటీని ఉత్తమ-తరగతి పనితీరు మరియు ఆకర్షణీయమైన రూపాన్ని మిళితం చేస్తుంది. "రెడ్‌మి ప్రైమ్ సిరీస్ 2015లో ప్రవేశపెట్టబడినప్పటి నుండి భారతదేశ డిజిటల్ విప్లవానికి నాయకత్వం వహిస్తోంది మరియు దాని ధర శ్రేణిలో బెస్ట్ సెల్లర్‌గా కొనసాగుతోంది. రెడ్‌మి 11 ప్రైమ్ 5G అనేది అందరి కోసం ఆవిష్కరణలను ప్రజాస్వామ్యీకరించడానికి మా అవిశ్రాంత ప్రయత్నంలో భాగం. ఇది 5G కనెక్టివిటీ యొక్క అదనపు భవిష్యత్ ప్రూఫింగ్‌తో మా కస్టమర్‌లు ఆశించే అదే గొప్ప పనితీరును అందిస్తుంది, మరియు ఇదంతా ప్రతి రెడ్‌మి ఉత్పత్తికి ప్రధానమైన నిజాయితీ మరియు సరసమైన ధరలో అందించబడుతుంది," అని షియోమీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అనుజ్ శర్మ అన్నారు.

# అమరావతి రైతుల మహాపాదయాత్రకు హైకోర్టు అనుమతి

**విజయవాడ, (ఆర్ఎన్ఐ):** అమరావతి నుండి అరసవెల్లి వరకు పాదయాత్ర అనుమతి కోసం అమరావతి పరిరక్షణ సమితి దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు ఈ ఉదయం విచారణ చేపట్టి 600 మంది పరిరక్షణ సభ్యులతో పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

600 మంది పాదయాత్రలో పాల్గొనే వారి పేర్లతో ఐడి కార్డులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది.సహజంగా పరిమిత ఆంక్షలతో ఈ పాదయాత్ర కొనసాగుతుందని స్పష్టం చేసిన హైకోర్టు.

అరసవెల్లిలో సూర్యనారాయణ స్వామి దర్శనం అనంతరం పాదయాత్రను ముగింపు రోజు నిర్వహించే బహిరంగ సభకు అనుమతి కోసం ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలని రైతులకు కోర్టు ఆదేశించింది.అలాగే ఈ దరఖాస్తును పరిశీలించి ఆమోదించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

రైతుల తరపున సీనియర్ న్యాయవాది ఉన్న ఉన్నం మురళీధర్, వివి లక్ష్మీనారాయణలు వాదించారు. అయితే గత అర్ధరాత్రి వివిధకారణాలతో వీరి యాత్రకు అనుమతులు ఇవ్వలేమని రాష్ట్ర డి జి పి జారీచేసిన ఉత్తర్వులపై హైకోర్టు స్పందిస్తూ 35 వేల మంది రైతుల్లో కేవలం 600 మందికి మాత్రమే అనుమతించామని,అయితే వారికి కూడా బందోబస్తు కల్పించలేదా ప్రభుత్వం అని సూటిగా ప్రశ్నించింది. వేలాది మంది రాజకీయ పార్టీలు నిర్వహించే ర్యాలీలు,పాదయాత్రలుకి కల్పిస్తున్న బందోబస్తు ఈ కొద్దిమంది కల్పించలేమనటం పట్ల కోర్ట్ సీరియస్ గా స్పందించింది.ఈ పాదయాత్ర ఈ నెల12 నుండి నవంబర్ 11 వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలియచేశారు.

# స్టీల్‌ప్లాంట్ అమ్మకం ఆపకుంటే మోడి ప్రభుత్వ పతనం తప్పదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపకుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పతనం తప్పదని ఉక్కు పరిరక్షణ కమిటీ, జెఎసి నేతలు హెచ్చరించారు.

స్టీల్‌ప్లాంట్ అమ్మకం వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ నేడు విశాఖలోని అన్ని ప్రభుత్వరంగ సంస్థల వద్ద నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా హెచ్.పి.సి.ఎల్ విశాఖ రిఫైనరీ మెయిన్ గేటు వద్ద జరిగిన సభలో విశాఖ ఉక్కు పరిరక్షణపోరాట కమిటీ ఛైర్మన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నరశింగరావు, ఎఐటియుసి జిల్లా నాయకులు రామక్రిష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి బి.నాగభూషణం, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు, హెచ్ఎమ్స్ జిల్లా నాయకులు డి.అప్పారావు, జిల్లా కార్మిక, ప్రజాసంఘాల జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైఎస్ఆర్‌టియుసి నాయకులు పి.వి.సురేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కె.ఎం.కుమార మంగళం, జె.అయోధ్యారాం మాట్లాడుతూ 32 మంది ప్రాణబలిదాలం, 64 గ్రామాల ప్రజలు 22 ఎకరాల భూత్యాగాలతో సాధించబడిన విశాఖ ఉక్కును అమ్మేహక్కు మోడీ ప్రభుత్వానికి ఎవడిచ్చాడని ప్రశ్నించారు. ప్రజల ఆస్థి అయిన ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం ద్వారా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశద్రోహానికి పాల్పడుతోందని దుయ్యబట్టారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు డివిడెంట్లు ద్వారా లక్షల కోట్లు రూపాయాలు నిధులు సమకూరుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకం ద్వారా మోడి ప్రభుత్వం దేశ స్వావలంబనను తీవ్రంగా దెబ్బతీస్తోందన్నారు. త్యాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంటును ఎన్నిత్యాగాలు చేసైనా ప్రభుత్వరంగంలో కాపాడుకుంటామని, స్టీల్‌ప్లాంటును అమ్మేవాడు, కొనేవాడు ఎవడువచ్చిన ప్లాంటులో అడుగుపెట్టనీయమని హెచ్చరించారు. విశాల ఐక్యతతో స్టీల్‌ప్లాంటు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈఉద్యమం విశాఖ కార్మిక వర్గ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని నేతలు వివరించారు.ఇదే ఐక్యతను మోడి ప్రభుత్వం మెడలు వంచే వరకు కొనసాగిస్తామని ప్రతిన బూనారు.

హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం నిరంకుశత్వం విడనాడాలి..

హెచ్.పి.సి.ఎల్ ఉద్యోగులు గేటు వద్ద నిరసనల్లో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్.పి.సి.ఎల్ యాజమాన్యం సర్క్యులర్లు జారీ చేయడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ నిరంకుశత్వ చర్యలు బ్రిటిష్ పాలనను తలపిస్తున్నాయన్నారు. ఓ.ఎన్.జి.ఎ.సిపైన తద్వారా హెచ్.పి.సి.ఎల్ పైన ప్రయివేటు వేటుకు బిజెపి ప్రభుత్వం కత్తులు నూరుతోందని ఇందులో ముందుగా బలైపోయేది అధికారులేనని అప్పుడు మిమ్ములను ఎవ్వరు కాపాడతారని ప్రశ్నించారు. కార్మికుల ప్రజాతంత్ర హక్కులను కాలరాసే ప్రయత్నాలు విరమించకుంటే యాజమాన్యం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు,టిఎన్‌టియుసి నాయకులు వి.రామమోహన్ కుమార్,ఎన్.లక్ష్మణరావు,ఐఎన్‌టియుసి నాయకులు తాతబాబు, ఎఐటియుసి నాయకులు కె.సత్యనారాయణ, జి.రాంబాబు, వైఎస్ఆర్‌టియుసి నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోర్టు ఆస్థుల ప్రైవేటీకరణను ప్రతిఘటించండి

## పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఆస్థులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు ప్రతిఘటించారు.

పోర్టు ఆస్థుల ప్రైవేటీకరణ, పోర్టులో పనిచేస్తున్న కార్మికులకు వేతన సవరణ వెంటనే చేయాలని, పెండింగులో ఉన్న బోనస్ ను చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం పోర్టు పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోట్లాది రూపాయలు విలువచేసే పోర్టు ఆస్తులను ప్రైవైట్ పరం చేయాలని చూస్తున్నారని, ఇందులో భాగంగానే పోర్టు కళావాణి ఆడిటోరియం, స్టేడియం,కళ్యాణ మండపంలతో పాటు గోల్డెన్ జూబ్లీ హొస్పెటల్ ను సైతం ప్రైవేటీకరణ చేయడాని మేము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడాన్ని చూస్తే ప్రజాస్వామ్యం పట్ల వీరికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉందొ అర్థమవుతొందని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల మనుగడ ప్రశ్నర్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మసేన్, డి ఆదినారాయణ,హెచ్ఎంఎస్ నాయకులు శర్మ, ఇంటక్ నాయకులు చందు, సీటు నాయకులు నర్సింగరావు, జనతా నాయకులు కనకరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆసుపత్రిలో అవినీతి దందా అరికట్టాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు సిబ్బంది కొరతతో పాటు అవినీతి పెచ్చుమీరు పోయిందని వెంటనే దాన్ని అరికట్టాలని సిపిఐ డిమాండ్ చేసింది.

స్థానిక కోడుగంటి.గోవిందారావు భవన్ లో జరిగిన విలేఖరులసమావేశంలో సిపిఐజిల్లా నాయకులు వైస్ భద్రం,నాయకులు కోన లక్ష్మణ, కోరిబిల్లి శంకర్రావు మాట్లాడుతూ ఆసుపత్రిలో జనరల్ ఆపరేషన్ చేసే జనరల్ సర్జన్ డాక్టర్ గాని ఎముకలు డాక్టర్ గాని చాలా కాలంగా లేక రోగులు తీవ్ర అవస్థ పడుతున్నారని యాక్సిడెంట్ కేసులు తరచూ ఆసుపత్రి కి వస్తుండగా అక్కడే కాసుకొని కూర్చున్న ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు ఎమర్జెన్సీ వార్డ్ లో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై విశాఖ రిఫర్ చేయవలసిందిగా ఒత్తిడి తెచ్చి రోగి బంధువుల దగ్గర నుండి వేలకు వేలు గుంజుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రసూతి విభాగంలో గర్భిణులకు సాధారణ ప్రసవం దగ్గరనుంచి సిజేరియన్ ఆపరేషన్ చేసేవరుకు తీవ్రమైన లంచం రాజ్యం మేలుతొందని దానిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఇది అంతా తెలిసిన ఆసుపత్రి యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఆరోపించారు గతంలో అన్ని రక్త పరీక్షలు ఆస్పత్రుల్లోనే ఉచితంగా చేసేవారు ప్రస్తుతం కొన్ని రక్త పరీక్షలను డాక్టర్లకు బయటకు రాస్తుండడంతో ఆసుపత్రి బయట కొత్తగా ప్రైవేటు లేబ్ లు పుట్టుకొచ్చాయి. ఈ ఆసుపత్రిలో కొంతమంది సిబ్బంది రోగి చీటిలోని పరీక్షలను తక్కువకు చేయిస్తామని బలవంతంగా తీసుకొని వెళ్లి ల్యాబ్ లు తో మాట్లాడి కమిషన్ గుంజుకుంటున్నారుఅన్నారు. మార్చురీ లో శవ పరీక్షలను చేయడానికి క్లాస్ ఫోర్ సిబ్బంది విపరీతంగా లంచం గుంజుతున్నారు అక్కడ కూడా అంబులెన్స్ దందా దారుణంగా నడుస్తుంది ఇవన్నీ సూపర్డెంట్ దృష్టిలో ఉన్న పట్టించుకోవడం లేదు కాగా ఆసుపత్రిలో ఈసీజీ పేపర్ ను కూడా కొనలేని స్థితిలో ఆసుపత్రి ఉంది. ఈసీజీ తీసి స్మార్ట్ ఫోన్ లో లోడ్ చేసి ఇస్తున్నారు. ఉన్నత వైద్యాధికారులు వెంటనే దృష్టి సారించి కే జి హెచ్ లో అవినీతిపై కమిటీ వేసినట్టే అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న అవినీతిపై ప్రత్యేకమైన కమిటీని వేసి నిగ్గు తేల్చాలని దోషులను కఠినంగా శిక్షించినప్పుడే ఇక్కడ పేద రోగులకు న్యాయమైన నాణ్యమైన వైద్యం అందుతుందని సిపిఐ అభిప్రాయపడింది ప్రభుత్వం పట్టించుకోకుంటే రోగులు తరపున సిపిఐ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని ప్రజాప్రతినిధులు, అధికారులను హెచ్చరించారు. ఈసమావేశంలో ఏఐటీయూసీ నాయకులు ఎమ్.గణపతి, కోన. శివ గణేష్ తదితరులుపాల్గొన్నారు.


జన్మదిన శుభాకాంక్షలు



శ్రీమతి కందుకూరి లలిత గారు
ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో
జరుపుకోవాలని మనసారా కోరుకుంటూ
శ్రీమతి కందుకూరి లలిత గారికి
జన్మదిన శుభాకాంక్షలతో
ఇట్లు
భర్త: కందుకూరి తిరుమలరావు
కుమారుడు : శ్రీకాంత్



ఆహ్వానం
అతిథులకు.... ప్రతినిధులకు...
స్వాగతం... సుస్వాగతం.
ప్రియమైన రచయితల సాహిత్య సంక్షేమ సంఘం
రిజిష్టర్డ్ నెం. 282/2019
నిర్వహణలో
జాతీయస్థాయి
సాహిత్య సంబరాలు
9,10,11 SEPTEMBER 2022
సింహాచలం, విశాఖపట్నం
తేది :సెప్టెంబర్ 9,10,11 (శుక్ర, శని, ఆదివారాలు)
సమయం : ఉదయం 9 గం నుంచి రాత్రి 9 గం వరకు
వేదిక :శ్రీస్వామి కళ్యాణ మండపం, ప్రియాగార్డెన్స్, సింహాచలం, విశాఖపట్నం.
విశాఖ ప్రియమైన రచయితల సాహిత్య సంక్షేమ సంఘం
(రిజిష్టర్డ్ నెం: 282/2019)
డోర్ నెం: 7-50, శ్రీసాయి నిలయం,
సింహాచలం, విశాఖపట్నం-530028
సెల్ నెం: 9951171696,7989725052


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.